# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 85 | మంగళవారం 25-03-2025 | పేజీలు : 12 | వెల-6




## మద్యం అమ్మకాల్లో దోచేస్తున్నారు

మద్యం అమ్మకాల్లో దోచేస్తున్నారు
ఒక్కో బాటిల్‌పై రూ.10-30 వరకూ వసూలు
విచ్చలవిడిగా బెల్టులకు మద్యం సరఫరా
అమ్మకాలపై టార్గెట్లతో పట్టించుకోని ఎక్సైజ్ శాఖ
ఆర్టీజీఎస్ సర్వేలో.. ఎమ్మార్పీ ఉల్లంఘనలు
ఉన్నాయన్న 87.21శాతం మంది

వివరాలు 2లో



## పేదరికం పై పీ4 అస్త్రం

పేదలకు, సంపన్నులకు వారధిగా
కార్యక్రమం రూపకల్పన
అట్టడుగునున్న వారికి చేయూత ఇచ్చే వేదిక
ఎన్నారైలు సహా ఎవరైనా స్వఛ్ఛందంగా పాల్గొనవచ్చు
రాష్ట్రంలో పూర్తిగా పేదరిక నిర్మూలనే కార్యక్రమం లక్ష్యం
దాతలకు 'మార్గదర్శి'గా, లబ్ధిదారులకు 'బంగారు కుటుంబం'గా నామకరణం
మొదటి విడతలో 20 లక్షల కుటుంబాలకు లబ్ధి
సమీక్షలో సీఎం.. ఉగాదికి అమరావతిలో ప్రారంభం

2లో

## బనకచర్ల.. సీమ గేట్‌వే!



పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలమే: చంద్రబాబ
9.14 లక్షల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు నీరు
మరో 3 లక్షల హెక్టార్లకు స్థిరీకరణ
80 లక్షల మందికి తాగునీరు
పారిశ్రామికావసరాలకు 20 టీఎంసీలు
200 మెగావాట్ల విద్యుదుత్పత్తి
ప్రాథమిక అంచనా రూ.81,900 కోట్లు
జాతీయ నదుల అనుసంధానంలో చేర్చండి
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలకు సీఎం లేఖ

2లో

## ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ.




2లో

ఏపీకి వస్తున్న ప్రముఖ విద్యా సంస్థ
ఏపీలో ఇంటర్నేషనల్ వర్సిటీ ఏర్పాటుకు ముందుకొచ్చిన జీఎన్ యూ
రూ.1300 కోట్ల పెట్టుబడి పెట్టనున్న అంతర్జాతీయ విద్యా సంస్థ



విశాఖలో మేయర్ పీఠంపై
కన్నేసిన కూటమి
కడపలో మార్చి 27న
జడ్పీ చైర్మన్ ఎన్నిక
తమ సభ్యులను కాపాడుకోవడంపై
దృష్టిసారించిన వైసీపీ

**క్యాంపు రాజకీయాలకు తెరలేపిన వైసీపీ!**

## విశాఖ, కడపలో స్థానిక సంస్థల రాజకీయ వేడి...

వివరాలు 2లో

## హాస్టల్ విద్యార్థుల పై దాడి

### విజిట్ చేయడంలో అధికారుల విఫలం,,,,

### మామూలు మత్తులో అధికారులు,,,,,



**కోడుమూరుపల్లె వెలుగు మార్చి 24**

కర్నూలు జిల్లా కోడుమూరు హాస్టల్ లో చిన్నారులపై దాడి చేస్తున్న వీడియో ద ృశ్యం వైరల్ అవుతుందని విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మరియు ప్రజలు పేర్కొన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు బాగుపడాలని ఉద్దేశంతో వారి తల్లిదండ్రులు వలసలు వెళ్ళి కష్టపడి వారి పిల్లలను హాస్టల్లో పెట్టి చదివిస్తున్నారు. కానీ హాస్టల్ వార్డెన్స్, హాస్టల్ లీడర్స్ పిల్లలను కొట్టి హింసించి వారి చావులకు కారణమవుతున్నారని వారు తెలిపారు. కర్నూలు జిల్లాలో చాలా హాస్టల్లో విద్యార్థిని, విద్యార్థులు ఇలాంటివి జరుగుతున్నాయని, అధికారులు ఎప్పటికప్పుడు విజిట్ చేస్తూ చర్యలు తీసుకోవాలని,

2లో

## వారంలో విస్తరణ!




రాష్ట్ర మంత్రివర్గంలోకి నలుగురికి అవకాశం
రేసులో సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్, వివేక్, వాకిటి శ్రీహరి
పలువురి శాఖల్లోనూ భారీగా మార్పులు!
ఏఐసీసీ పెద్దలతో రేవంత్, భట్టి, మహేశ్, ఉత్తమ్ భేటీ
ఖర్గే, రాహుల్, వేణుగోపాల్‌తో 2 గంటల పాటు చర్చలు
క్యాబినెట్‌పై ఇదే చివరి భేటీ అంటున్న మహేశ్ కుమార్
లంబాడాల నుంచి ఒకరికి డిప్యూటీ స్పీకర్ అవకాశం?



## స్పీకర్ తేల్చాకే..!

అప్పటిదాకా న్యాయస్థానాల జోక్యం కుదరదు
ఇందుకు అనుగుణంగా అనేక తీర్పులున్నాయి
అనర్హత కేసులో చట్టాన్ని పాటిస్తున్న స్పీకర్
పిటిషనర్లే దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారు
స్పీకర్‌ను ఆశ్రయించిన వెంటనే కోర్టుకెక్కారు
వారి స్పెషల్ లీవ్ పిటిషన్లను కొట్టేయండి

## విజయ్ టీవీకే పార్టీపై పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు...





ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇటీవల ఓ తమిళ మీడియా ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇందులో భాగంగా దళపతి విజయ్ టీవీకే పార్టీ ప్రస్తావన వచ్చింది. విజయ్ రాజకీయాల్లో దూకుడు పెంచారు... మీరు ఆయన పార్టీని గమనిస్తున్నారా? అని జనసేనానిని యాంకర్ ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు పవన్ బదులిచ్చారు. "నేను ప్రత్యేకంగా ద ృష్టిసారించలేదు. విజయ్ పార్టీ గురించి వాళ్లు, వీళ్లు మాట్లాడుకుంటుంటే విన్నాను. ఆయన అంటే నాకు చాలా గౌరవం. ఒకే ఒక్కసారి కలిశాం. రాజకీయాల్లో ప్రయాణం చాలా కఠినంగా ఉంటుంది. ఓపిక, సహనం ఉండాలి. ఆయనకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నా" అని పవన్ చెప్పారు. దీంతో ఈ ఇంటర్వ్యూకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. విజయ్ అభిమానులతో పాటు జనసైనికులు తెగ షేర్ చేస్తున్నారు.

# పేదరికంపై పీ4 అస్త్రం

రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు వినూత్నంగా పీ4 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. పేదలకు సంపన్నులు సహాయం చేసేందుకు, తద్వారా పేదరికం లేని సమాజం నిర్మించేందుకు వీలుగా ఆ కార్యక్రమం కింద ఓ వేదికను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తోందని వెల్లడించారు. మొదటి విడతలో 20 లక్షల కుటుంబాలకు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి కలుగుతుందని పేర్కొన్నారు. 2029 కల్లా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. పీ4 కార్యక్రమాన్ని ఉగాది రోజున ప్రారంభిస్తున్న నేపథ్యంలో, సోమవారం సచివాలయంలో ఆ కార్యక్రమం నిర్మాణంపై సీఎం సమీక్ష నిర్వహించి ఆమోదం తెలిపారు. ఎన్నారైలు సహా పేదలకు మద్దతుగా నిలిచేందుకు స్వఛ్ఛందంగా ముందుకొచ్చే ఎవరైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చని ఈ సందర్భంగా చెప్పారు. కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎవరిపైనా ఒత్తిడి చేయవద్దని అధికారులకు సూచించారు. దాతలను, లబ్ధిదారులను ఓ వేదికపైకి తీసుకురావడం వరకే ప్రభుత్వ పాత్ర పరిమితం అని స్పష్టం చేశారు. ప్రభుత్వం తరఫున ఎవరికీ అదనంగా ఆర్థిక సాయం అందబోదని వెల్లడించారు.

**పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**

లబ్ధిపొందే పేద కుటుంబాలను "బంగారు కుటుంబం"గా, సాయం చేసే సంపన్న కుటుంబాలను "మార్గదర్శి"గా పిలవాలని సీఎం సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో తప్పులు లేకుండా చూడాలని, తద్వారా సహాయం చేయడానికి ముందుకొచ్చేవారిలో స్ఫూర్తిని నింపాలని సూచించారు. వివాదాలకు తావులేకుండా, పారదర్శకంగా గ్రామ, వార్డు సభల ద్వారా లబ్ధిదారుల తుదిజాబితాను రూపొందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, పీ4 పథకానికి ఎలాంటి సంబంధం ఉండదని, సమాజంలో అట్టడుగున ఉన్న వారికి చేయూత అందించడమే పీ4 ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంపై ప్రజలు గందరగోళానికి గురికాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఉగాది రోజున అమరావతిలో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతిగ్రామం నుంచి ఒక్కరైనా హాజరయ్యేలా చూడాలని, ప్రతి నియోజకవర్గం నుంచి ఒక బస్సు ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జరిగేంతవరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని సీఎం తెలిపారు.

# బనకచర్ల.. సీమ గేట్‌వే!

పోలవరం-బనకచర్ల అనుసంధాన పథకానికి రాయలసీమకు గేట్‌వేలాంటిదని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జాతీయ నదుల అనుసంధానంలోనూ కీలక భూమిక వహించే ఈ ప్రాజెక్టుకు ఆర్థికంగా చేయూతనివ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు అధ్యయన దశలో ఉందన్నారు. రూ.81,900 కోట్ల వ్యయమవుతుందన్నది ప్రాథమిక అంచనాగా పేర్కొన్నారు. ఈ పథకాన్ని హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్‌ఏఎం).. అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో నిర్మించతలపెట్టామని తెలిపారు. 3 లక్షల హెక్టార్ల ఆయకట్టు స్థిరీకరణ, కొత్తగా 9.14 లక్షల హెక్టార్ల ఆయకట్టుకు సాగునీరు, 80 లక్షల మందికి తాగునీరు, పారిశ్రామికావసరాలకు 20 టీఎంసీలు, 200 మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యమన్నారు. ఇందుకోసం రోజుకు రెండు టీఎంసీల చొప్పున 100 రోజుల పాటు 200 టీఎంసీల గోదావరి వరద జలాలను ఈ ప్రాజెక్టుకు తరలిస్తామని వివరించారు. ఇప్పటికే లైడార్, డ్రోన్ సర్వేలు చేపడుతున్నామని తెలిపారు. కరువు సీమ రాయలసీమతో పాటు.. పల్నాడునూ సస్యశ్యామలం చేసే ఈ పథకాన్ని జాతీయ నదుల అనుసంధాన పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం వెనుకబడిన ప్రాంతాల అభివ ృద్ధి కింద దీనికి ఆర్థికంగా సాయం అందించి కేంద్రమే పూర్తి చేయాలని కోరారు. ఇటీవలి ఢిల్లీ పర్యటనలో నిర్మలా సీతారామన్‌కు ఈ మేరకు మూడు పేజీల లేఖ అందజేశారు. ఈ పథకాన్ని మూడు దశల్లో చేపట్టేలా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు. దశలవారీగా వివరాలివీ..

**తొలి దశ: ప్రకాశం బ్యారేజీలోకి ఎత్తిపోత** పోలవరం-బనకచర్ల మొదటి దశ కింద గోదావరి జలాలను పోలవరం డ్యాం నుంచి కుడి ప్రధాన కాలువ ద్వారా ప్రకాశం బ్యారేజీకి మళ్లిస్తారు. ఇప్పటికే ఈ కుడి కాలువ ద్వారా పట్టిసీమ నుంచి 80 టీఎంసీలను కృష్ణా? డెల్టాకు మళ్లిస్తున్నాం. ఈ కాలువ సామర్థ్యం పెంచి.. రోజుకు 18,000 క్యూసెక్కుల నుంచి 35,000 క్యూసెక్కుల చొప్పున రెండు టీఎంసీల చొప్పున 100 రోజులు ఎత్తిపోస్తాం. ఇందుకు 290 మెగావాట్ల విద్యుత్ అవసరం. కుడికాలువ విస్తరణకు 9,000 ఎకరాల భూమి సేకరించాలి. అలాగే దీనికి సమాంతరంగా 40 కిలోమీటర్ల మేర కొత్త కాలువ నిర్మించాల్సి ఉంటుంది. ఈ దశకు రూ.13,800 కోట్లు వ్యయమవుతుందని అంచనా.

**2వ దశ: బొల్లాపల్లి రిజర్వాయర్లోకి ఎత్తిపోత** పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు వెన్నెముక బొల్లాపల్లి రిజర్వాయరు. దీని సామర్థ్యం 173 టీఎంసీలు. రెండో దశలో ప్రకాశం బ్యారేజీ ఫోర్‌షోర్ నుంచి ఆరు దశల్లో ఈ రిజర్వాయరులోకి నీటిని ఎత్తిపోస్తాం. దీనికి మరో ప్రత్యామ్నాయం 1.2 కిలోమీటర్ల పొడవున టన్నెల్‌ను నిర్మించడం. అయితే మొదటి ప్రణాళికతోనే సాంకేతికంగా, ఆర్థికంగా లబ్ధి చేకూరుతుంది. దీని అమలుకు కేవలం 15 గ్రామాలకు సహాయ, పునరావాసం కల్పిస్తే సరిపోతుంది. పైగా జాతీయ స్థాయిలో నిర్మించే రిజర్వాయర్లకు ఒక టీఎంసీకి సగటున రూ.100 కోట్ల నుంచి 200 కోట్లు వ్యయమవుతుంటే.. బొల్లాపల్లి రిజర్వాయరుకు టీఎంసీకి సగటున రూ.30 కోట్లు మాత్రమే ఖర్చవుతుంది. పైగా దీని ద్వారా 230 మెగావాట్ల జలవిద్యుదుత్పత్తి కూడా జరుగుతుంది. ఈ రిజర్వాయరు నిర్మాణానికి రూ.35,760 కోట్ల వ్యయమవుతుందని అంచనా.

**మూడో దశ: 3 ఎత్తిపోతలతో..** మూడో దశలో బొల్లాపల్లి నుంచి రోజుకు రెండు టీఎంసీలను బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌కు తరలించేందుకు 3 ఎత్తిపోతల పథకాలను నిర్మించాల్సి ఉంటుంది. ఆ రిజర్వాయరు నుంచి సిద్ధాపురం చెరువుకు నీటిని తీసుకెళ్లి.. అక్కడి నుంచి 11 కిలోమీటర్ల టన్నెల్ మార్గం గుండా బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌లోకి తరలించాలి. సిద్ధాపురం నుంచి నీటిని తోడిన తర్వాత.. కాలువ ద్వారా 200 మెగావాట్ల జల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే వీలుంది. అలాగే నల్లమల సాగర్ నుంచి వెలిగొండ ప్రాజెక్టుకు కూడా 0.5 టీఎంసీని తరలించాలి. మూడో దశ పూర్తి చేసేందుకు రూ.32,350 కోట్ల ఖర్చవుతుందని అంచనా. మొత్తంగా మూడు దశల్లో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.81,900 కోట్లు వ్యయమవుతాయి.

# మద్యం అమ్మకాల్లో దోచేస్తున్నారు

మద్యం అమ్మకాల్లో ఎమ్మార్పీని పాటించడం లేదు. ఒక్కో సీసాపై రూ.10 నుంచి రూ.30 అదనంగా వసూలు చేస్తూ.. వినియోగదారులను దోచేస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించిన ఆర్టీజీఎస్ సర్వేలో ఈ విషయం బహిర్గతమైంది. వాట్సాప్, ఐవీఆర్ఎస్, ఇతర మార్గాల్లో ప్రభుత్వం ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించింది. 'మీ ప్రాంతంలో రిటైల్ మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ ఉల్లంఘనలు జరుగుతున్నాయా?' అని అడిగిన ప్రశ్నకు 11,635 మంది (87.21శాతం) అవును అని సమాధానం ఇచ్చారు. కేవలం 1,707 మంది (12.79శాతం) మాత్రమే ఉల్లంఘనలు లేవని చెప్పారు. ఆర్టీజీఎసపై సోమవారం చీఫ్ సెక్రటరీ సమీక్షలో ఈ విషయం వెలుగు చూసింది. మద్యం వినియోగంపై ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలని గతంలో సీఎం చంద్రబాబు చేసిన సూచన మేరకు ఈ అభిప్రాయ సేకరణ జరిగింది. సర్వే వివరాలను ఆర్టీజీఎస్ బయటపెట్టింది. 'మద్యం నాణ్యత పెరిగిందా?' అనే ప్రశ్నకు 98.12 శాతం మంది అవును అని, 1.88 శాతం మంది లేదు అని సమాధానం ఇచ్చారు. 'పాపులర్ మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయా?' అనే ప్రశ్నకు 98.77శాతం మంది అవును అని, 1.23 శాతం మంది లేవు అని చెప్పారు. 'మద్యం ధరలు తగ్గాయా?' అనే ప్రశ్నకు 95.67 శాతం మంది అవును అని, 4.33 శాతం మంది లేదు అని సమాధానమిచ్చారు. కాగా ఎక్సైజ్ శాఖలో అంతా బాగుందని, ఎక్కడా ఉల్లంఘనలు లేవని ఆ శాఖ అధికారులు చెబుతూ వస్తున్నారు. ఇప్పుడు మరో శాఖ సర్వే చేస్తే అసలు విషయం బయటపడింది.

**అమ్మకాలకు టార్గెట్లతోనే సమస్య** రోజూ రూ.80కోట్ల మేర అమ్మకాలు ఉండాలని ఎక్సైజ్ ఉన్నతాధికారులు టార్గెట్లు విధించినట్లు తెలిసింది. దీంతో మద్యం షాపుల్లో అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ఒక వ్యక్తికి మూడు కంటే ఎక్కువ సీసాలు అమ్మకూడదనే నిబంధన ఉన్నప్పటికీ బెల్టులకు ఇష్టానుసారంగా కేసుల చొప్పున అమ్ముతున్నారు. వీటికి ఒక్కో సీసాపై రూ.10 వసూలు చేస్తున్నారు. వాటిని బెల్టుల్లో విక్రయించేవారు సీసాపై రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. అమ్మకాలపై టార్గెట్లు విధించడంతో బెల్టులకు మద్యం విక్రయిస్తున్నా స్థానిక ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. బెల్టు షాపులపై కఠిన చర్యలు తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది.

**పని వేళలు పాటించని బార్లు**

నిబంధనల ప్రకారం ఉదయం 11 నుంచి రాత్రి 11 గంటల వరకే బార్లు పని చేయాలి. కానీ చాలా బార్లు 24గంటలూ మద్యం విక్రయాలు చేస్తున్నాయి. అధికారిక సమయంలో బహిరంగంగా, ఆతర్వాత చాటుమాటుగా అమ్ముతున్నాయి. పైగా షాపుల నుంచి మద్యం తీసుకొచ్చి బార్లలో విక్రయిస్తున్నారు. ప్రభుత్వం నుంచి మద్యం కొనుగోలు చేయాలంటే షాపులతో పోలిస్తే 10 శాతం అదనంగా చెల్లించాలి. దీంతో బెల్టుల తరహాలో షాపుల్లో మద్యం కొని, దానిని అర్ధరాత్రి, ఉదయం వేళల్లో బార్లలో విక్రయిస్తున్నారు.

# ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ.

రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉత్తరాంధ్రలో ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ (%+చీఖ%) ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ %ాజుఖ (+చీఖ%)తో అవగాహన ఒప్పందం కుదిరింది. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జీఎన్ యూ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఉత్తరాంధ్రలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ స్థాపించడానికి %+చీఖ% సుమారు రూ.1,300 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ ఒప్పందంతో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివ ృద్ధి చెందడంతోపాటు 500 మందికి ఉపాధి లభిస్తుంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు మద్దతుగా పెట్టుబడి, సాంకేతికత, ప్రణాళిక రూపకల్పన, ఎక్విప్ మెంట్ లలో %+చీఖ% బలాలను ఉపయోగించుకోవడం ఈ సహకారం లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... జార్జియన్ నేషనల్ యూనివర్సిటీతో ఈ ఒప్పందం మన విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందని అన్నారు. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న మా ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని అన్నారు. 2002లో స్థాపించబడిన జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ %ాజుఖ% జార్జియాలో అతిపెద్ద యూనివర్సిటీగా అవతరించడమేగాక, అంతర్జాతీయంగా పేరెన్నికగన్న డైనమిక్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఉంది. 1,100 మందికి పైగా నైపుణ్యం కలిగిన అధ్యాపక సిబ్బందిని కలిగి ఉన్న ఈ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన సుమారు 52,500 మంది పూర్వవిద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా వివిధరంగాల్లో స్థిరపడ్డారు. జీఎన్ యూ ప్రపంచవ్యాప్తంగా పేరొందిన 4 ఇంటర్నేషనల్ అక్రిడిటేడెట్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్స్ తోపాటు పలు అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల కొలాబరేషన్ కలిగి ఉంది. ఫండింగ్ తో కూడిన ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజి ప్రోగ్రామ్ లను కూడా నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో జీఎన్ యూ వ్యవస్థాపకుడు, రెక్టార్ డాక్టర్ గియా కావ్టెలిష్విలి, విద్యావ్యవహారాల వైస్ రెక్టార్ ప్రొఫెసర్ జార్జ్ గవ్తాడ్జే, అడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్ వైస్ రెక్టార్ డాక్టర్ గొడెర్జి బుచాష్విలి, ఫైనాన్స్ అండ్ రిసోర్సెస్ వైస్ రెక్టార్ లెవాన్ కలందరిష్విలి, ఇండియా ఆపరేషన్స్ అండ్ అడ్మిషన్స్ డైరెక్టర్ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి, ఆత్మీయ ఎడ్యుకేషన్ ఫౌండర్, చైర్మన్ హష్మిక్ వాఘేలా, సిఇఓ చిరాగ్ వాఘేలా, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీ కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తా, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# వారంలో విస్తరణ!

న్యూఢిల్లీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఎట్టకేలకు కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ కూర్పు పూర్తయే అవకాశముందని కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సుదీర్ఘంగా భేటీ అయ్యారు. సాయంత్రం 6.30 గంటలకు మహేశ్ కుమార్ గౌడ్ ఏఐసీసీ కార్యాలయానికి వెళ్లగా, 7 గంటల సమయంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఒకేసారి అక్కడికి చేరుకున్నారు. ఉత్తమ్ ఆలస్యంగా వెళ్లి, అందరి కంటే ముందే బయటికి వచ్చేశారు. రెండు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణ కొలిక్కి వచ్చినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాల తర్వాత జరిగేది మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గంలో నలుగురికి అవకాశం కల్పించడంతో పాటు పలువురు మంత్రుల శాఖల్లో మార్పులు జరిగే చాన్స్ ఉన్నట్టు అభిప్రాయపడుతున్నాయి.

%ాదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

**ఆ నలుగురేనా?** ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన కొంతమంది కీలక నేతలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే అంశంపై సమావేశంలో కీలకంగా చర్చించినట్టు తెలిసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిలకు అవకాశం ఇవ్వాలనే అంశంపై చర్చ జరిగినట్టు సమాచారం. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకాటి శ్రీహరి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన



సుదర్శన్‌రెడ్డిల పేర్లు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలిసింది. సుదర్శన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టుబట్టినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. సుదీర్ఘంగా చర్చించిన తర్వాత నెలకొన్న పరిస్థితిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, వాకాటి శ్రీహరి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి పేర్లు ముందు వరసలో ఉన్నట్టు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్ర మంత్రివర్గంలో మొత్తం ఆరుగురికి చోటు కల్పించే అవకాశం ఉన్నప్పటికీ ప్రస్తుతానికి నలుగురికే చోటు కల్పించాలని నిర?యించినట్లు తెలుస్తోంది. మరో రెండు మంత్రి పదవుల భర్తీపై ఎలాంటి చర్చా జరగలేదని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. మంత్రివర్గంలో ఎస్టీకి అవకాశం కల్పించాలనే డిమాండ్ కీలకంగా వినిపిస్తోంది. దీనిపైనా చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో ఎస్టీ లంబాడా సామాజిక వర్గానికి అవకాశం కల్పించలేని పక్షంలో డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం ఇస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. పీసీసీ, కార్పొరేషన్ పదవులపైనా చర్చ జరిగినట్టు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానానిదే తుది నిర?యమని పీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్ గౌడ్ స్పష్టం చేశారు. విస్తరణ, పీసీసీ పదవులు, సంక్షేమ పథకాలపై అధిష్ఠానం పెద్దలతో చర్చించామన్నారు. అన్ని విషయాలను వారికి వివరించామని అన్నారు. ఏఐసీసీ బయట ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడాదిన్నర పాలనలో అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీ వివరాలు అడిగి తెలుసుకున్నారని చెప్పారు. ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రంలో ఆ రెండూ అమలు అవుతున్న తీరును ఆరా తీశారని చెప్పారు. సమీక ృత గురుకులాల గురించి అడిగి తెలుసుకున్నారని చెప్పారు. కార్పొరేషన్ చైర్మన్లు, బోర్డుల నియామకంపై కూడా చర్చ జరిగిందని వెల్లడించారు. త్వరలోనే అధిష్ఠానం నిర?యం తీసుకుంటుందన్నారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గాలపై అధిష్ఠానంతో ఇదే చివరి సమావేశమని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# విశాఖ, కడపలో స్థానిక సంస్థల రాజకీయ వేడి...
## క్యాంపు రాజకీయాలకు తెరలేపిన వైసీపీ!

విశాఖ, కడపలో స్థానిక సంస్థలకు సంబంధించి రాజకీయ వేడి నెలకొంది. విశాఖలో మేయర్ పీఠం చేజిక్కించుకోవడంపై కన్నేసిన కూటమి... మేయర్ హరి వెంకటకుమారికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ఇచ్చింది. దాంతో నగర పాలక సంస్థలో బలపరీక్ష అనివార్యమైంది. మేయర్ పీఠం దక్కించుకోవాలంటే కూటమికి 64 ఓట్లు కావాలి... ప్రస్తుతం ఉన్న బలం ద ృష్ట్యా మరో నలుగురు కార్పొరేటర్లు కూటమి వైపు వస్తే సరిపోతుంది. అయితే గెలుపు తమదేనని డిప్యూటీ మేయర్ జీఎం శ్రీధర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అవతలి పక్షం వైపు వెళ్లిన వారు కూడా మళ్లీ తమ గూటికే రాబోతున్నారని అన్నారు. జగన్, బొత్స, అమర్నాథ్ ల అండదండలతో బలపరీక్షలో తామే నెగ్గబోతున్నామని అన్నారు. అటు కడప జిల్లా పరిషత్ లోనూ ఇదే తరహా సీన్ నెలకొంది. కడప జెడ్పీలో మొత్తం 50 స్థానాలు ఉండగా... ప్రస్తుతం వైసీపీ బలం 39గా ఉంది. కడపలో మార్చి 27న జెడ్పీ చైర్మన్ ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో, వైసీపీ వర్గం క్యాంపు రాజకీయాలకు తెరలేపింది. ప్రస్తుతానికి తమ వర్గంలో ఉన్న కార్పొరేటర్లను, జెడ్పీమెంబర్లను కాపాడుకోవడంపై ద ృష్టినిలిపింది. వారిలో కొందరిని ఊటీకి, మరికొందరిని బెంగళూరుకు తరలించినట్టు తెలుస్తోంది. పలువురు కుటుంబ సమేతంగా తరలి వెళ్లినట్టు సమాచారం.

# హాస్టల్ విద్యార్థుల పై దాడి



లేనిపక్షంలో విద్యార్థుల మాన, ప్రాణాలు కోల్పోవాల్సిన అవసరం వస్తుందని, అధికారులు చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా ప్రభుత్వ అధికారులు విద్యార్థులు చనిపోయాక విజిట్లు చేస్తున్నారని, తప్ప విద్యార్థిని విద్యార్థుల హాస్టల్లను విజిట్ చేయడంలో అధికారులు విఫలమయ్యారని విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మరియు ప్రజలు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థుల హాస్టల్ లలో అధికారులు నెలకు ఒక్కసారైనా విజిట్ చేయాలని వారు తెలిపారు. అలాగే హాస్టల్ వార్డెన్ పై, కొట్టిన వారిపై కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మరియు ప్రజలు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.

# సహకార సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవు..
## తాడ్వాయి (పిఎసిఎస్) పాలకవర్గం హెచ్చరిక



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 24 పల్లె వెలుగు)** ములుగు జిల్లా తాడ్వాయి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) పై ఎవరైనా అసత్య ఆరోపణలు చేస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని పాలకవర్గం సోమవారం తీవ్రంగా ఖండించింది. పాలకవర్గం చైర్మన్ పులి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పిఎసిఎస్ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంతటి వారైనా రైతుల కొరకు నిరంతరం పనిచేసే తాడ్వాయి పిఎసిఎస్ పై అసత్య ఆరోపణలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు కావాలనే పి ఎ సి ఎస్ సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, నిరాధార ఫిర్యాదులతో అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల కొందరు డైరెక్టర్ గా ఉంటూ సహకార సంఘం పై అవాస్తవ ఆరోపణలు చేస్తూ, అధికారులకు తప్పుడు ఫిర్యాదులు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై గతంలోనే వివరణ ఇచ్చామని, విచారణకూ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తాజాగా, కమిషన్ డబ్బులు వాడుకున్నామంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని ఇది పూర్తిగా అవాస్తవం అని, ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయడానికి తీవ్రంగా ఖండించారు. అసత్య ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యంగా ఉందని తెలిపారు. ఒకరిద్దరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా పని కట్టుకొని సంఘం అప్రతిష్ట పాలు చేయాలని ఉద్దేశంతో ఇలాంటి చర్యలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాల కారణంగా రైతులు అనవసరంగా ఆందోళన చెందుతున్నారని, పాలకవర్గ సభ్యుల మనోభావాలు దెబ్బతింటున్నాయని, పాలకవర్గం ఆవేదన వ్యక్తం చేసింది. అసత్య ప్రచారాన్ని కొనసాగిస్తే, న్యాయపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, పాలకవర్గ సభ్యులు లింగా చారి, యానాలసి రెడ్డి తో పాటు పాలక మండలి మహిళా సభ్యులు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో జిల్లాను పథమ స్థానంలో నిలుపుతాం
## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్లగొండ,** ధాన్యం కొనుగోలులో జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుపుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, తిప్పర్తి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం సన్నధాన్యం కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. సన్నధాన్యానికి ఇస్తున్న రూ.500 బోనసను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యాసంగిలో జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, ధాన్యం రాకను బట్టి అవసరమైతే మరిన్ని కేంద్రాలు పెంచుతామన్నారు. మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉగాదిన హుజూర్‌నగర్‌లో రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయ సముద్రం ద్వారా ఎల్లారెడ్డిగూడెం వరకు సాగునీరు అందిస్తున్నామని శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా ఏఎమ్మార్పీ నుంచి నీరు తీసుకురానున్నామని తెలిపారు. బ్రాహ్మణవెల్లెంల పూర్తిచేసి మర్రిగూడెం చెరువుకు నీరిస్తామన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, గత ఏడాది సన్న ధాన్యం 45వేల మెట్రిక్ టన్నులు సేకరించగా, రైతులకు రూ.22కోట్లు బోనసగా చెల్లించామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి హరీష్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, డీసీవో పత్యా నాయక్, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి, జేడీఏ శ్రవణ్‌కుమార్, ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, పాశం సంపత్‌రెడ్డి, నాగరత్నంరాజు,పాల్గొన్నారు.



# గంగ శాంతనుల సమాగమనం -అష్టవసువుల శాప కథ

మంత్రాలయం మార్చి24 పల్లె వెలుగు (ప్రతినిధి) హస్తినాపుర రాజవంశానికి చెందిన మహారాజు శాంతనవుడు ఒకసారి గంగానది తీరంలో విహరిస్తున్నప్పుడు, అపురూపమైన సౌందర్యంతో మెరవుతున్న ఒక యువతిని చూశాడు. ఆమె గంగా దేవి. ఆమెను చూసిన వెంటనే అతను ఆకర్షితుడై, వివాహం చేసుకోవాలని కోరాడు. గంగా శాంతనవుడితో వివాహ నిబంధన గంగా వివాహానికి అంగీకరించినా, ఒక షరతు పెట్టింది.నేను ఏమైనా చేసినా నన్ను ప్రశ్నించ కూడదు. ఒకవేళ నన్ను ప్రశ్నిస్తే, నేను నిన్ను విడిచి వెళ్లిపోతాను. శాంతనవుడు దీనిని అంగీకరించాడు. వివాహానంతరం, గంగ ఓబిడ్డకు జన్మనిచ్చింది. కానీ అతన్ని గంగానదిలో నిమజ్జనం చేసింది. ఇది వరుసగా ఏడు సంతానాలకు కొనసాగింది. శాంతనవుడు చాలా బాధపడ్డా, ఆమెను ప్రశ్నించలేక మౌనంగా ఉండిపోయాడు.ఎనిమిదవ బిడ్డ భవిష్యత్తులో భీష్ముడు ఎనిమిదవ సంతానం పుట్టినప్పుడు, శాంతనవుడు తట్టుకోలేక నీవు చేస్తున్నది ఎంత దారుణమో నీకు తెలుసా? అని గంగను ప్రశ్నించాడు. దీనితో గంగా తన నిజస్వరూపాన్ని బయటపెట్టింది. ఆమె తెలిపినది ఏమిటంటే ఈపిల్లలు అసలు అష్టవసువులు (ఎనిమిది మంది దేవతలు), శాపవశంగా భూలోకానికి జన్మించారు. వారిని భూలోక బంధనాల నుండి విముక్తి చేయటానికి తాను వారిని గంగానదిలో కలిపేస్తున్నానని చెప్పింది. కానీ ఎనిమిదవ వసువును మాత్రం కాపాడింది. ఆఅష్టవసువులలో చివరివాడే దేవవ్రతుడు, భవిష్యత్తులో భీష్ముడుగా ప్రసిద్ధి చెందబోతున్నాడని వివరించింది. అష్టవసువుల శాప కథ అష్టవసువులకు భూలోక జన్మ ఎందుకు అనుభవించాల్సి వచ్చింది? దీనికి ఒక ఆసక్తికరమైన కథ ఉంది. అష్టవసువులు %--% అపా, ధ్రోవ, సోమ, ధర, అనిల, అనల, ప్రత్యూష, ప్రభాస (ఇవే ఎనిమిది వసువుల పేర్లు). వారు స్వర్గలోక వాసులు. ఒకరోజు, వీరిలో ప్రభాస అనే వసువు తన భార్య కోరిక మేరకు వశిష' మహర్షి వద్ద ఉన్న నందిని అనే గోవును అపహరించాడు. అయితే, ఆ గోవు అనుకూలమైనదికాదు. వశిష' మహర్షి దీనిని గ్రహించి, అష్టవసువులందరికీ భూలోక జన్మ కలుగుతుందని శపించాడు. దీనితో వసువులు మహర్షిని క్షమాపణ కోరగా, ఆయన మీ అందరూ భూలోకంలో తక్షణమే జన్మించి, వెంటనే ముక్తి పొందుతారు. కానీ, ప్రభాస వసువు మాత్రం భూలోకంలో ఎక్కువ కాలం జీవించాల్సి ఉంటుంది." అని చెప్పారు. ఈశాప ఫలితంగా, గంగా జన్మించిన ప్రతి వసువును భూలోకం నుండి విముక్తి చేయడానికి గంగానదిలో కలిపేసింది. అయితే, ప్రభాస వసువు జన్మించిన దేవవ్రతుడు (భీష్ముడు) భూలోకంలో సుదీర్ఘ కాలం జీవించాల్సి వచ్చింది. గంగా భీష్ముని శాంతనుకు అప్పగింపు.వశిష' మహర్షి వద్ద భీష్ముడు విద్యాభ్యాసం పూర్తిచేసిన తర్వాత, గంగా అతనిని శాంతనుకు అప్పగించి "ఇతను నీ కుమారుడు, భవిష్యత్తులో మహా వీరుడవుతాడు" అని చెప్పి భూలోకాన్ని విడిచి వెళ్లిపోయింది. భీష్ముని జీవితంపై ఈశాప ప్రభావంగా, భీష్ముడు జీవితాంతం అవివాహితుడిగా ఉండాల్సి వచ్చింది. అతను కౌరవులు, పాండవుల కాలంలో ధర్మానికి పాటుపడినా, ప్రత్యక్షంగా యుద్ధాన్ని గెలవలేక పోయాడు.మహాభారతంలో గంగ-శాంతనుల కథ ప్రాముఖ్యత:- భీష్ముని జన్మకథ భవిష్యత్తులో కౌరవ-పాండవ యుద్ధానికి, మహాభారత సంఘటనలకు నాంది పలికింది. అష్టవసువుల శాపం ద్వారా, భీష్ముని భూలోక జీవితం ఎంతో నిర్దాక్షిణ్యమైనదిగా మారింది. శాంతను, గంగ మధ్య వివాహ నిబంధన కారణంగా భీష్ముడు తన తండ్రి ఆశించిన వారసత్వాన్ని పొందలేక పోయాడు. ఈకథలో భాగ్య, కర్మ, శాపం, ధర్మం అనే అంశాలు విశేషంగా కనిపిస్తాయి. అక్షరాలా ఇది మహాభారత యుగానికి నాంది!

# బిడ్డను గంగానదిలో వదులుతున్న గంగాదేవి.

ఆ తండ్రికి ఇద్దరు కొడుకులు.. వారిద్దరి చూసి తెగ మురిసిపోయేవాడు. తన జీవితం రాజ భోగంగా ఉంటుందని భావించాడు. వారిద్దరు పెద్దవాళ్లయ్యారు.. పెళ్లి చేశాడు. ఇంతలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ప్రభుత్వం ఇచ్చింది. ఆ ఇంటిని పెద్ద కొడుకు తన భార్య పేరిట రాయించుకున్నాడు. చివరకు ఆ తండ్రిని రోడ్డు మీదకు గెంత్తేశారు కొడుకులిద్దరు. రోడ్డుపై భిక్షాటన చేస్తూ కడుపు నింపుకునేవాడు. ఈ విషయం ఆయన ఆర్డీవో ద ృష్టికి తీసుకెళ్లాడు పెద్దాయన. రంగంలోకి దిగిన అధికారులు, ఆ కొడుకులిద్దరికీ ఊహించని ఝలక్ ఇచ్చారు. ఇంతకీ ఏం జరిగింది? సిరిసిల్లకు చెందిన అదువాల రాజమల్లుకు ఇద్దరు కొడుకులు. ఒకరు అనిల్‌కుమార్ కాగా, మరొకరు సురేశ్. ఈ ఫ్యామిలీకి రెండేళ్ల కిందట గత ప్రభుత్వం తంగళ్లపల్లి మండలంలో డబుల్ బెడ్రూం ఇంటిని కేటాయించింది. ఇంతవరకు బాగానే సాగింది. ఇక్కడే అసలు కథ మొదలైంది. కొడుకుల మైండ్‌లో ఏం ఆలోచన వచ్చిందో తెలీదు. ఆ ఇంటిని రాజమల్లు పేరున ఇవ్వాల్సి ఉండగా పెద్ద కొడుకు అనిల్‌కుమార్ తన భార్య పేరిట రాయించుకున్నాడు. చివరకు కన్నతండ్రి ఇంట్లో నుంచి బయటకు గెంత్తేశారు. తొలుత ఈ విషయాన్ని ఆర్డీఓ ద ృష్టికి తీసుకెళ్లాడు రాజమల్లు. అధికారుల నుంచి ఎలాంటి సమాధానం లేకపోవడంతో పెద్దాయన రోడ్లపై భిక్షాటన చేసి కడుపు నింపుకునేవాడు. ఈ వ్యవహారంపై అధికారులు అంతర్గతంగా విచారణ చేపట్టారు. తంగల్లపల్లి ఎమ్మార్వో పూర్తి స్థాయి విచారణ చేసి ఆర్డీవో రమేశ్‌కు నివేదిక ఇచ్చారు. రంగంలోకి దిగిన ఎమ్మార్వో, ఆర్డీఓలు నేరుగా రాజమల్లు ఇంటికి వెళ్లారు. వారం రోజుల్లో ఇంటిని ఖాళీ చేసి తండ్రికి అప్పగించాలని ఆదేశించారు ఆర్డీఓ. అంతేకాదు కొడుకులిద్దరూ ప్రతీ నెల రెండు వేలు చొప్పున చెల్లించాలన్నది ప్రధాన పాయింట్. డబుల్ బెడ్రూమ్ ఇంటిని రాజమల్లు పేరున మార్చాలని తహసీల్దారు ఆదేశించారు. కొడుకు అనిల్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు. తనకు పూర్తి స్థాయిలో న్యాయం చేసిన అధికారులకు రాజమల్లు కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకులు ఉంటే తమ ద ృష్టికి తీసుకురావాలని ఆర్డీవో రమేష్ అన్నారు.

# స్వగ్రామాభివ ృద్ధిలో తన వంతు సేవకుడై..



**5లక్షల సొంతనిధులతో**
**సీతారాములదేవాలయానికి రంగులు..**
**గతంలోనూ గ్రామాభివ ృద్ధికి తనవంతు సాయం అమోఘం..**
**బిల్డర్ అన్నవరపు తిరుపతిరెడ్డికి గ్రామస్తుల ప్రశంసల వెల్లువ.**

మర్రిపాడు మార్చి 24 పల్లె వెలుగు : నవమాసాలు కని పెంచి ప్రయోజకులను చేసిన కన్న తల్లిదండ్రులను పట్టించుకోని ప్రస్తుత సమాజంలో జన్మించిన స్వగ్రామానికి తనవంతు సహాయ సహకారాలను అందించాలనే గొప్ప సంకల్పం అందరిలోనూ ఉండాలంటే కష్టమే అని సెప్పుకోవాలి. అటువంటి పరిస్థితులు నెలకొన్న నేటి సమాజంలో స్వగ్రామం యొక్క అభివ ృద్ధికి అన్నీ తానై తాను సంపాదించే ప్రతీ రూపాయి లో పావు వంతు తన జన్మించిన జన్మ భూమికి ఎళీళీణపడి గ్రామభివ ృద్ధికి దోహదపడుతున్నాడు బిల్డర్ అన్నవరపు తిరపతి రెడ్డి. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండల పరిధిలోని ఖాదర్ పూర్ గ్రామ నివాసి అన్నవరపు తిరపతి రెడ్డి వ్యవసాయ కుటుంబంలో జన్మించి చిన్న వయస్సునుండి కష్టాల వలయంలో ఎన్నో సమస్యలకు ఎదురీగి మెట్ట ప్రాంతం కాబట్టి రైతువారీ పనులు కూడా అంతంత మాత్రమే ఉన్న నేపథ్యంలో తాను కష్టపడి నేర్చుకున్న బేల్దారి పనిని నమ్ముకొని బెంగళూరు కు వలస వెళ్లి అక్కడ తన స్వహస్తాలతో కష్టపడి ఒక్కో మెట్టును అధిరోహించి బిల్డర్ గా ఎదిగాడు. ఎంత ఉన్నతమైన స్థాయికి ఎదిగినా ఒదిగే ఉండే సామాన్య స్వభావం ఆయన కే స్వంతం. తాను సంపాదించే ప్రతీ రూపాయి లో గ్రామంలో ఇదివరకే వీధి దీపాల ఏర్పాటు లో ముఖ్య పాత్ర పోషించాడు. అదే విధంగా గ్రామంలో దేవాలయాల నిర్మాణంలో తనవంతు అధికమొత్తంలో ఆర్థిక సాయం అందించిన సందరాలే కోకొల్లలుగా ఉన్నాయి. ప్రస్తుతం అదే సేవా స్వభావంతో గ్రామంలోని సీతా రాముల స్వామి దేవాలయానికి,గోపరానికి సుమారు 5 లక్షలుమేర సొంత నిధులు వెచ్చించి రంగులు వేపిస్తూ గ్రామ ప్రజలందరి మన్ననలనుపొందుతూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



## శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలకు పిఎన్టి ల్యాబ్ కు ప్రత్యేక గౌరవం

నంద్యాల ప్రతినిధి. మార్చి 24 . పల్లె వెలుగు ):నంద్యాల: శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఆంధ్రప్రదేశ్ తిరుపతి నావవిష్కార్ హబ్ ఫౌండేషన్ ప్రేరేపితమైన పిఎన్టి ల్యాబ్ ఏర్పాటు కోసం ఎంపిక చేయబడింది. నిపుణుల కమిటీ సిఫార్సుల ప్రకారం, ఈ సంస్థను పిఎన్టి రంగంలో చేసిన విశేష కృషి మరియు నిపుణులైన అధ్యాపకుల అందుబాటును ద ృష్టిలో ఉంచుకుని ఎంపిక చేశారు.ఈ పిఎన్టి ల్యాబ్ ప్రధానంగా అండర్‌గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోర్సు ప్రాజెక్టులను, పిఎన్టి అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ నిపుణుల మార్గదర్శకత్వంలో విజయవంతంగా నిర్వహించేందుకు సహాయపడుతుంది.నిధుల వివరాలు:లి

పరికరాల కొరకు: కళాశాలకు పిఎన్టి ప్రాజెక్టుల పరికరాల కొనుగోలుకు 2,00,000 రూపాయల నిధులు ప్రత్యేకంగా కేటాయించబడినవి.ఇంటర్న్‌షిప్‌లకు: అదనంగా, ఇంటర్న్‌షిప్‌లను ప్రోత్సహించేందుకు 2,00,000 రూపాయల నిధులు అందనున్నాయి. ఈ నిధులు కనీసం 20 ప్రాజెక్టులు చేపట్టడంపై ద ృష్టి సారిస్తూ మంజూరు చేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్‌గా డా. సౌమ్య గాలి గ్రాంట్ స్వీకరించారు.అదనంగా, ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రమణ్యం మరియు ఈసీ శాఖాధ్యక్షులు డా. వై. మల్లికార్జున రావు వారి మద్దతు మరియు సమర్థనను ప్రకటించారు.



## ప్రపంచ టీబీ నిర్మూలన దినోత్సవం - ర్యాలీ నిర్వహణ.



బేతంచెర్ల మార్చి 25( పల్లె వెలుగు. బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ అబ్దుల్ అలీం ఆధ్వర్యంలో ప్రపంచ టిబి నిర్మూలన దినం సందర్భంగా,సోమవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది.క్షయ వ్యాధి గాలి తుంపరుల ద్వారా, మనిషికి వ్యాపిస్తుంది.రెండు వారలు పైన దగ్గు ఉన్నచో,క్షయ వ్యాధి కావచ్చు.ఈ క్షయ వ్యాధి సోకిన వారు బరువు తగ్గటం, జ్వరం, మొదలైన లక్షణాలు కలిగి ఉంటారు. మన అందరి పంతం - క్షయ వ్యాధి అంతం, క్షయ వ్యాధి ఓడిపోతుంది-మన దేశం గెలుస్తుంది అంటూ నినాదాలు చేస్తూ ర్యాలి నిర్వహించారు.టిబి వ్యాధికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా మందులు లభిస్థాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీహెచ్ఈవో గఫార్, సూపెర్వైజర్ రాజ్యలక్ష్మి,ఎంఎల్ హెచ్పిలు మరియు ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం




పొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 24 పట్టణంలోని వై ఎం ఆర్ కాలనీ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ప్రజలకు టీబీ వ్యాధి పట్ల అవాహన కార్యక్రమం డాక్టర్ నల్లబల్లి హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం డాక్టరు నల్లబల్లి హిమబిందు గారు మాట్లాడుతు టీబీ వ్యాధి లక్షణాలు గురించి వివరించండి జరిగింది. 2 వారలుకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి మంద గించుడం, బరువు తగ్గడం, దగ్గనపుడు కల్లెలో రక్తం పడడము ఈ లక్షణలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా గళ్ళ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.స్పుటం పాజిటివ్ వస్తే 6నెలలు ఉచితంగా టీబీ మందులు ఇవ్వడం జరుగుతుంది. సీబీనాట్, ఆ ర్టీపీసీర్, ద్వారా నిర్ధారణ చేయడం జరుగుతుంది, టీబీ వ్యాధి గ్రస్తులకు చికిత్స సమయం లో ప్రభుత్వం నెలకు 1000/ చొప్పున పోషకాహారం కొరకు ఆర్థిక సాయం వ్యాధి గ్రస్తుల బ్యాంకు అకౌంట్ ద్వారా ఇవ్వబడునుఅని తెలిపారు.

ఈ కార్యక్రమం లో ప్రజలు తో ప్రతిజ్ఞ చేయండి జరిగింది. అనంతరం పురవీదుల్లో ర్యాలీ తిరగడం జరిగినది.

ఈ కార్యక్రమం లో టి బి సూపర్ వైజర్ రాజారత్నం %ఎ౨% సిద్ధారెడ్డి, %ూ ×=ణ ూూజ×జ్ జూతీుంఱవత్% ఎం వి సుబ్బారెడ్డి సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## చెప్పిన పాఠాలే జీవితాన్ని మలుపుతిప్పాయి.

మంత్రాలయం మార్చి24 పల్లె వెలుగు (ప్రతినిధి) శంకరయ్య ఒక రైతు. ఆఏడాది సకాలంలో వర్షాలు పడక పంటలు వేయటం అవలేదు. కుటుంబాన్ని ఎలా పోషించేదని శంకరయ్య చాలా బాధపడ్డాడు. కూతురు రాగిణికి వ్యవసాయం గురించి తరగతి గదిలో చెప్పిన పాఠాలు గుర్తుకొచ్చాయి. ఎప్పుడైనా వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు వరి పంట కాకుండా ఇతర కూరగాయ పంటలు, పూల పంటలు వేసి తక్కువ నీటిని వాడుకో వచ్చని మాస్టారు చెప్పిన పాఠాలు నాన్నకి చెప్పింది. కూతురు చెప్పినట్లే శంకరయ్య తన రెండెకరాల భూమిలో బంతితోట, టమాట తోట పెట్టాడు. ఉన్న కొద్ది పాటి నీటిని దానికి జాగ్రత్తగా ఉపయోగించారు. పంటబాగా పండింది. బంతిపూలు, టమాటాలు తీసుకుని మార్కెట్‌కి వెళ్ళాడు. అవి మంచి ధరకు అమ్ముడు అయ్యాయి. సాయంత్రం అయ్యేసరికి శంకరయ్యకి పక్కనే ఉన్న వ్యాపారి రంగయ్యతో పరిచయం ఏర్పడింది. అతనిది పొరుగూరు కావడంతో శంకరయ్య తన ఇంటికి రమ్మని ఆహ్వానించాడు. తన పొలంలోని బంతిపూలు, టమాటాలను చూపించాడు. ఆ పంటలని చూసిన రంగయ్యకు దురాశ పుట్టింది.మరుసటిరోజు శంకరయ్యతో కలిసి తను కూడా పూలు, కూరగాయలు కోశాడు. ఇద్దరూ కలిసి మార్కెట్టుకి వెళ్లారు. మధ్యాహ్నం అయ్యేసరికి శంకరయ్య ఇంటికి బంధువులు వచ్చారని తెలిసి బేరం రంగయ్యకి అప్పచెప్పి ఇంటికి వెళ్లాడు. సాయంత్రానికి మొత్తం సరుకు అమ్ముడైపోయి, డబ్బులు బాగా వచ్చాయి. ఆసొమ్ముతో తన ఊరు వెళ్లిపోవాలని రంగయ్య అనుకున్నాడు. శంకరయ్య ఊరికి కాకుండా తన ఇంటికి తిరుగుముఖం పట్టాడు. కానీ దారిలో శంకరయ్య తనని ఎంతగా నమ్మాడో కదా! ఇలా అతడిని మోసం చేస్తే, రేపు తను ఎవరినీ నమ్మడు. స్నేహం మీద అతనికి నమ్మకం పోతుంది. అలా కాకూడదు. శంకరయ్య లాంటి స్నేహితుడిని పోగొట్టు కోకూడదు.అనుకున్నాడు.తనకి వచ్చిన చెడ్డ ఆలోచనకి మనసులోనే పశ్చాత్తాపపడి తిరిగి శంకరయ్య ఇంటి వైపు మల్లాడు.

## మహిళలు అందం కనబడదంటూ పొట్టి బట్టలు వేసుకోవడం ఏమిటి..?

### -శరీరం నిండైన బట్టలతో ఉండాలి.




మంత్రాలయం మార్చి24 పల్లె వెలుగు (ప్రతినిధి)ఒక తండ్రి తన గారాల కూతురికి ఖరీదైన హై ఫోన్ కొనిచ్చాడు. కూతురు చాలా సంతోషపడి వెంటనే ఓపెన్ చేస్తుంది వెంటనే తనకు కొంచెం డబ్బులు కావాలని అంటుంది. తండ్రి ఎందుకు అని ప్రశ్నిస్తాడు అందుకు కూతురు ఇలా చెప్తుంది. హై ఫోన్ కి స్క్రీన్ కార్డు అండ్ బ్యాక్ కవర్ వేయిస్తే కింద పడ్డ పగలకుండా దుమ్ముపడ్డా వెంటనే తుడిచేలా ఉంటుంది. అవి కూడా హై ఫోన్ వారే వారే తయారు చేస్తారు వాటితో ఫోన్ కిచాలా అందం కూడా వస్తుంది అని చెప్తుంది. అందుకు తండ్రి చిరునవ్వు నవ్వి మనిషి తయారుచేసిన చిన్న వస్తువును కనబడ కుండా దాస్తేనే దానికి అందం వస్తుందంటున్నావు. మరి ఆదేవుడిచ్చిన వెలకట్టలేని ఈశరీరాన్ని మాత్రం నిండు బట్టలతో కప్పితే అందం కనబడదంటూ సగంబట్టలు వేసుకు తిరుగుతున్నారు. స్త్రీ అంటే ఒక మాత ృమూర్తి వారి కట్టుబొట్టు నడవడిక చూడగానే తల్లిలా భావించి గౌరవిస్తారు సగం విప్పుకు తిరిగితే కనబడేది అందం కాదు. వీలైతే షేర్ చెయ్యండి, పోయేది ఎం లేదు పది మందికి ఉపయోపడుతుంది వారిలో మార్పు వస్తుంది.



## ఆత్మచైతన్యానికే ధ్యానం దైవం అనేది బయట వెదికే విషయమే కాదు.

మంత్రాలయం మార్చి24 పల్లె వెలుగు (ప్రతినిధి) సమాజంలోని నియమాలతో, నమ్మకాలతో పద్ధతులతో దానికి సంబంధమే లేదు. ఇప్పుడు సమాజంలో కనిపిస్తున్న ఆధ్యాత్మికత అంతా సమాజానికి చూపించుకోవడానికి, నలుగురిలో మంచి అనిపించుకోవడానికి చేసే ప్రయత్నాలు. నిజానికి ఆధ్యాత్మిక ప్రయాణం నీలోనికి నీవుచేసే ప్రయాణం. గరగుడిలోనికి ఒక్కరినే అనుమతించడంలోని అంతరార్థం ఇదే. సత్యాన్ని తెలుసుకోవడానికి బయటి వ్యక్తులు, మధ్యవర్తుల ప్రమేయమే అవసరం లేదు. సత్యం ఒకరు చెబితే అర్థమయ్యే విషయం కాదు. నీకు నీవుగానే సత్యాన్ని తెలుసుకోవాలి. నీ నమ్మకాల నుండి, అహం నుండి పూర్తిగా బయట పడాలి. నేను శరీరం కాదు. వీటికి సాక్షిగా ఉన్న దివ్య చైతన్యాన్ని అని తెలుసుకోవాలి. ఆత్మ చైతన్యవంతమవ్వడమే ధ్యానం. విజ్ఞాన భైరవ తంత్రంలో శివుడు పార్వతికి 112 ధ్యానపద్ధతులను బోధిస్తాడు. మనం వాటిని పాటిస్తే దైవత్వాన్ని పొందుతామేమోగాని ఆరాధించడం వల్ల కాదు. శివుడు, బుద్ధుడు మొదలైన వారందరూ తాము దైవమని తెలుసుకొని ద్రష్టలైనారు. వారు తమలోని దైవత్వాన్ని తెలుసుకుని ఆ మార్గాన్ని మనకు బోధించారు. కానీ మనం ఆ మార్గాలను అనుసరించకుండా కేవలం వారిని ఆరాధించటం చేస్తున్నాము. దేవుడు భౌతికం కానేకాదు. శుద్ధచైతన్య స్థితిలోనే దైవగుణాలు ఉంటాయి. అది చావు పుట్టుకలు లేని స్థితి. తనను తాను తెలుసుకున్నవాడే స్వామి. నీనిజస్థితిలో కేంద్రీక ృతమై ఉంటే నీవే స్వామి. ఈ నిజమైన అర్థాలు తెలియకపోవడం వల్లనే కొందరు గడ్డాలు పెంచి విచిత్రవేషాలతో గురువులుగా, స్వాములుగా చలామణి ఔతున్నారు. అసలు దైవత్వానికి భౌతిక వేషధారణతో సంబంధమే లేదు. సంసారాన్ని భౌతికంగా వదలవలసిన అవసరం అస్సలు లేదు. సామాన్య జీవితంలో ఉంటూ,రోజువారీ పనులు చేస్తూనే నీ ఆత్మలో నీవు కేంద్రీక ృతమై సాక్షిగా ఉండడానికి రూపంతో పనిఏముంది? భాషతో, మాయలతో, అదుతేలతో మతంతో దైవత్వాన్ని ముడిపెట్టినంతవరకు ఎన్నటికీ దైవత్వాన్ని చేరలేవు. వీటన్నింటికీ అంటని స్వఛమైన చైతన్యస్థితే దైవత్వమని తెలుసుకో. సాక్షీభూతుడవై ఉండు. ఆ స్థితిని చేరుకున్నారు కనుకే క ృష?డిని, బుద్ధుడిని, క్రీస్తును దేవుళ్ళన్నారు. నీలోని కల్మషాలను తొలగించుకొని స్వఛమైన చైతన్యంగా మిగిలిపో. అధ్యాత్మిక ప్రయాణాన్ని ఒంటరిగానే చేయాలి. మధ్యవర్తులెవ్వరూ నీకు సహాయం చేయలేరు. యాంత్రికమైన పద్ధతులను పాటిస్తూ, గుడ్డి నమ్మకాలతో ఉంటే మనస్సు ఉచ్చులో చిక్కుకుపోతావు కానీ ఆత్మవైపు వెళ్ళలేవు. ఆత్మ చైతన్యాన్ని మాత్రం పొందలేవు. దేవుణి? నమ్ముతున్నాను అన్నంతమాత్రాన దేవునికి దగ్గర ఉన్నట్టు కాదు. నమ్మకాలకు అతీతమైన స్థితే దైవత్వం. మనస్సుకు అతీతమైన స్థితే దైవత్వం. అందుకు మార్గమే ధ్యానం. దేవుడు ఒక మనిషి కాదు. దైవత్వం ఒక స్థితి, నీ నిజస్థితి. తనను తాను తెలుసుకున్న వాడే దేవుడు. నీ నిజస్థితిని తెలుసుకుంటే నీవే దైవం.



# అక్రమాలకు పాల్పడుతున్న వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ హరినారాయణ వెంటనే అరెస్ట్ చేయాలి



## నకిలీ ధ్రువపత్రాలతో అటానమస్ పొందటానికి ప్రయత్నాన్ని విరమించుకోవాలి

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 24 స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని గాంధీ రోడ్ లోని శ్రీకృష? గీతాశ్రమం నందు నడుస్తున్న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని బాడక బిల్డింగుల నడుస్తా ఉంటే సొంత బిల్డింగ్ గా భావించుకొని అటానమస్ కోసం యూనివర్సిటీ అధికారులను కొట్టించడం జరుగుతోంది ఎటువంటి నిబంధనలు పాటించకుండా అటానమస్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు రావటం జరుగుతోంది అటానమస్ కోసం అనేక ప్రయత్నాలు చేస్తూ దొంగ అగ్రిమెంట్ల ద్వారా 99 సంవత్సరాలకు బాడుగాలకు ఇచ్చినట్టు తప్పుడు పత్రాలను యూనివర్సిటీకి సమర్పించి న్యాక్కును పొందడం జరిగింది దీని విద్యార్థి సంఘాలుగా మేము వ్యతిరేకిస్తా ఉన్నాము ఫీజు రీఎంబర్స్మెంట్ కుంభకోణంలో ఈయన పాత్ర గతంలో చాలా ఎక్కువగా ఉంది విద్యార్థులకు వచ్చే ఫీజు రియంబర్స్మెంట్ తన సొంత ఖాతాకు బదిలీ చేసుకున్న సంఘటనలు చాలా ఉన్నాయి నకిలీ అగ్రిమెంట్లు పుట్టించిన సంఘటనాల్లో ప్రొద్దుటూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు అయింది నామా ఎరుకలయ్య ఆశ్రమ ఆస్తులను తన సొంత ఆస్తులుగా భావిస్తూ పూర్తిగా బాడుగాలు కూడా చెల్లించకుండా తన ఇష్టం వచ్చినట్లు చేయడం జరుగుతోంది ఆశ్రమానికి పీఠాధిపతిగా ఉన్న గంగాధర గిరిదానంద స్వామిని అనేక విధాలుగా తిప్పలు పెట్టిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అలాంటి వ్యక్తి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లడం ఆనవాయితీగా మారింది ఎమ్మెల్యేల పేర్లు మంత్రుల పేర్లు చెప్పి విద్యార్థి యువజన ప్రజాసంఘాలను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతోంది విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలని కోరితే విద్యార్థుల పట్ల ఉద్యమాలు చేస్తే మీ పైన జిల్లా ఎస్పీ గారికి తప్పుడు మార్గంలో ఫిర్యాదు చేస్తానని సోషల్ మీడియా వేదిక ద్వారా తెలియజేయడం జరుగుతోంది ఈ సంఘటన కూడా విద్యార్థి యువజన ప్రయాసంగాల ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగింది . అనంత అక్రమాలకు పాల్పడుతున్న హరి నారాయణను %రూూ%గా కొనసాగుతున్న గౌరీశంకర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని నాయకుల పట్ల తప్పుడు ఆరోపణలు చేసిన వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి ప్రజా సంఘాలుగా కోరుతున్నాము అధికారుల దృష్టికి గ్రీవెన్స్ ఫిర్యాదు చేస్తే నాయకులను బెదిరించడం ఆయనకు పరిపాటిగా మారింది అధికార పార్టీకి సంబంధించిన ప్రముఖుల పేర్లు చెప్పి బెదిరింపులకు పాల్పడుతున్న హరినారాయణ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థులను ఒక



ఫీజు చెప్పి మరొక ఫీజుతో అడ్మిషన్ చేసుకొని అధిక ఫీజుల్లోకి పాల్పడుతున్న కాలేజ్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని

ఈ సందర్భంగా విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు డిప్యూటీ తాసిల్దార్ సాయినాధ రెడ్డికి వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ సంబంధించిన గుర్తింపు అటానమస్ పై న్యాక్ పై తగిన విచారణ చేయాలని ఇంత జరుగుతున్నా అక్కడ ఈవో గారు చూసి చూడనట్లు వ్యవహరించడం దారుణమైన ఘటనని అటానమస్ పేరుతో పెద్దపెద్ద హోర్డింగులను ఏర్పాటు చేస్తే హరి నారాయణపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఇందులో ఈవో గారు కూడా భాగస్తులేనని తక్షణమే ఈ ఓ గారి పైన కూడా చర్యలు తీసుకోవాలని విద్యార్థి యువజన సంఘాలుగా ప్రజాసంఘాలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా ఉన్నతాధికారులను జిల్లా కలెక్టర్ గారిని స్థానిక తాసిల్దార్ గారిని ఈ సందర్భంగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు గడ్డం నరసింహులు, ఓబులేష్ కత్తి,ప్రతాపరెడ్డి,జగన్,బయన్న, దాసు,బెనర్జీ,హరి,లక్ష్మయ్య,కాలే తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా ఆసుపత్రి నందు జెండా ఊపి అవగాహన ర్యాలీ ప్రారంభించిన సూపరిండెంట్

ప్రొద్దుటూరుపల్లె వెలుగు ప్రతినిధి మార్చి 24

"ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం "సందర్భంగా జిల్లా ఆసుపత్రి నందు జెండా ఊపి అవగాహనా ర్యాలీ ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ డా ఆనంద్ బాబు మరియు ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా శివప్రసాద్ రెడ్డి గార్లు, వారు సంయుక్తంగా మాట్లాడుతు ప్రతి సంవత్సరం మార్చి 24 వ తేది ఈ క్షయ వ్యాధి దినోత్సవం చేస్తారని, క్షయ వ్యాధి అంతం మనందరి పంతం అని, క్షయ వ్యాధి అంటువ్యాధి అని, క్షయ రోగి దగ్గినపుడు, తుమ్మినపుడు క్షయ క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తాయని, రెండు వారంలు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గుట, ఆకలి తగ్గడం మొదలగు లక్షణాలు వున్నవారు వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గళ్ళ పరీక్ష,ఎక్స్ రే, ఆధునికమైన సి బి నాట్ చేయించుకోవాలని, క్షయ వ్యాధి వుంది అని తెలితే వారు 6నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే ఈ వ్యాధి పూర్తిగా నయమగునని వాడక పోతే ప్రమాదం వుంటుందని, ఈ మందులు ఆశ వర్కర్ ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణలో ఇస్తారని, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు చికిత్స ప్రైవేట్ ఆసుపత్రులను సంప్రదించవలసిన అవసరం లేదని ఈ వ్యాధి వచ్చిన వారు ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని, క్షయ వ్యాధి గ్రస్తునికి చికిత్స సమయంలో నెలకు 1000/-పోషకాహారం కొరకు డైరెక్ట్ బ్యాంకు అకౌంట్ నందు వేస్తారని, ముందు జాగ్రత్త లో భాగంగా క్షయ వ్యాధి గ్రస్తుని కాంటాక్ట్స్ కు సివై టి బి చర్మ పరీక్షలు చేసి వారికి టి బి వుందా లేదా చేస్తారని కావున ప్రజలందరూ క్షయ వ్యాధి రహిత దేశంగా చేసేలా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి డాక్టర్స్ ఆసిఫ్, సూర్య నాగలక్ష్మి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాణెమ్మ,



డి పి యం ఓ శివశంకరయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, రేడియోగ్రాఫర్ రామచంద్ర, టి బి సూపర్ వైజర్స్ రాజారత్నం ,హుస్సేన్, స్టాఫ్ నర్సెస్, టి బి మరియు ఏ ఆర్ టి సిబ్బంది, ఆశ మరియు ట్రైనింగ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ఫీల్డ్ ఉద్యోగులు తమ ప్రధాన సమస్యలు పరిష్కరించండి



### ఏపీ ఆరోగ్యమిత్ర కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్

కర్నూలుపల్లె వెలుగు ..... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ఫీల్డ్ ఉద్యోగులు తమ ప్రధాన సమస్యలు పరిష్కారాన్ని కోరుతూ అన్ని జిల్లాలలో తమ విధులు బహిష్కరించి ప్రభుత్వానికి తమ సమస్యలు తెలియపరచాలని, ఇది ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమం కాదు కాబట్టి, ప్రభుత్వానికి తమ సమస్యను నేరుగా తెలియ పరచాలని చేస్తున్న కార్యక్రమం కాబట్టి,తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతూ, శాంతియుతంగా నిరసన తెలిపారు. గత 17 సంవత్సరాలుగా, క్యాడర్ అమలు జరగక పోవడం వలన %మీూ% లేక, ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగి గా గుర్తింపు లేక, రాష్ట్ర ఫీల్డ్ ఉద్యోగులు ఆరోగ్య మిత్రాలు, టీం లీడర్లు, జిల్లా మేనేజర్లు,ఆఫీస్ అసోసియేట్లు, సిసి డిఈవోలు, చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విధి నిర్వహన లో చనిపోయిన కుటుంబాలకు సాధారణ వ్యక్తికి వస్తున్నటువంటి ఎక్స్రేషియాతో సరి పెట్టేస్తున్నారు, ప్రభుత్వ ఉద్యోగాలలో వెయిటేజ్ లేదు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏమీ లేవు, ప్రభుత్వ సైట్లో ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు ఉండటం వల్ల సంక్షేమ పథకాలు లేవు, ఈ సీసీ కెమెరాల క్రింద కూర్చొని పని చేయడానికి వ్యక్తిగతంగా మహిళా ఉద్యోగులు చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.మా ప్రధాన సమస్యలు అన్నింటినీ ప్రభుత్వ పెద్దలను, అధికారులను యూనియన్ తరపున చాలా సార్లు కలిసి వినతి పత్రాలు ఇచ్చి న్యాయం చేయమని మొరపెట్టుకున్నా....

న్యాయం జరగలేదు.కాబట్టి ఏపీ ఆరోగ్య మిత్ర కాంటాక్ట్ అండ్ హౌసోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున ప్రధాన సమస్యలు పరిష్కారం కోరుతూ..... ఈ నెలలో 17వ తేదీన మరియు 24వ తేదీన శాంతియుత పద్ధతిలో నిరసన కార్యక్రమాలు చేపట్టాముఇప్పటికైనా.....ట్రస్ట్ అధికారులు మరియు ప్రభుత్వం మా సమస్యలకు పరిష్కార మార్గం చూపగలరు.ఇప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేకుంటే 27వ తేదీన డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ముట్టడి కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఫీల్డ్ సిబ్బంది అందరం సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాము.

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగుల గోపి శ్రీనివాస్ కలిసిన కర్నూలు మోర్చా నాయకులు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ...... కర్నూలు జిల్లాకు విచ్చేసిన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగుల గోపి శ్రీనివాస్ కలిసిన కర్నూలు మోర్చ బిజెపి నాయకులు అనంతరం నగరూరు రాఘవేంద్ర బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆఫీసులో పలు అంశాలపై చర్చించుకున్నారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి నాయుడు, చామకూర వీరప్ప, మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఓ బి సి మోర్చా కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్టాల లక్ష్మణ్ నాయుడు, బాలకృష?, శారద కుమారి, ఏపీ పద్మశాలి సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు పి నాగేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## బోరుగడ్డ అనిల్ కు హైకోర్టు కీలక ఆదేశాలు

టీడీపీ నేతలను దూషించిన కేసులో నిందితుడిగా ఉన్న రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ కు ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలను జారీ చేసింది. కోర్టు నిర్దేశించిన గడువులోగా జైలు అధికారుల ముందు బోరుగడ్డ హాజరు కాలేదంటూ... హైకోర్టులో పోలీసులు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... గడువులోగా జైలు అధికారుల ముందు ఎందుకు హాజరుకాలేదో వివరణ ఇవ్వాలని బోరుగడ్డను ఆదేశించింది. తన తల్లికి అనారోగ్యం పేరుతో కోర్టులో తప్పుడు పత్రాలు సమర్పించిన వ్యవహారంపై కోర్టులో విచారణ జరిగింది. ఈ వ్యవహారంపై నివేదికను సీల్డ్ కవర్ లో కోర్టు ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను హైకోర్టు వారం రోజులకు వాయిదా వేసింది.

## పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలి

**రీ సర్వే కి సంబంధించి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న గ్రౌండ్ ట్రూతింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి**

**జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**



కర్నూలు పల్లె వెలుగు.. ..పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వద్ద 55, కర్నూలు ఆర్డీఓ వద్ద 20, పత్తికొండ ఆర్డీఓ వద్ద 9, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 4 రీ ఓపెన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయడంలో పురోగతి తీసుకొని రావాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు... అదే విధంగా రెవెన్యూ గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులలో పెండింగ్ లో ఉన్న వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి కర్నూలు ఆర్డీఓ వద్ద 18, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 16, పత్తికొండ ఆర్డీఓ వద్ద 12, డిపిఓ వద్ద 3, డిఎస్ఓ వద్ద 2, ట్రైబల్ వెల్ఫేర్, డిఎంహెచ్ఓ, డిఈఓ, హౌసింగ్ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రీ సర్వే కి సంబంధించి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న గ్రౌండ్ ట్రూతింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కడప కలెక్టరేట్ లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం..



పల్లె వెలుగుప్రతినిధి మార్చి 24 తన భూమిని పాస్ బుక్ లో ఎక్కుంచలేదని కడప కలెక్టరేట్లో ఓ వ్యక్తి కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం. మఠం మండలం ముడమాల గ్రామానికి చెందిన గడిమె సుధాకర్ మండల రెవెన్యూ అధికారులు తన భూమికి సంబంధించిన రికార్డ్స్ పాస్ బుక్లో ఎక్కించలేదని ఆవేదన. ఈ మేరకు కలెక్టరేట్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కిరోసిన్ పోసుకునే ప్రయత్నం చేయగా, పోలీసులు వచ్చి అడ్డుకుని స్టేషన్ కు తీసుకెళ్లారు.

## ఆస్తి పన్ను పెంపుదలను నిలిపివేయండి: సిపిఎం




ఆత్మకూరు మార్చి 24 పల్లె వెలుగు , మున్సిపల్ పట్టణాల్లో ఆస్తి పన్ను పెంపుదలను నిలిపివేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు ఏ సురేంద్ర, డి రామ్ నాయక్, షేక్ ఇస్మాయిల్, వీరన్న లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పట్టణాలు నగరాలలో ఆస్తి పన్ను ముగింపు విధానాన్ని మార్చుతూ మున్సిపల్ కార్పొరేషన్ చట్టాలలో సవరణ చేస్తూ ఆర్డినెన్స్ నెంబర్ 16/2020 నీ విడుదల చేసిందని అన్నారు. ఈ ఆర్డినెన్స్ ను సవరణ చట్టం 44/2020 గా అసెంబ్లీలో ఆమోదించారని గుర్తు చేశారు. అప్పటివరకు ఉన్న అధ్య విలువలపై ఆస్తి పన్ను(ఇంటి పన్ను) మదింపు చేసే విధానాన్ని మార్చుతూ ఆస్తి క్యాపిటల్ విలువపై ఆస్తి పన్ను మదింపు చేసే విధానాన్ని ఈ చట్టం ద్వారా ప్రవేశపెట్టారని అన్నారు. దీనిని అమలు జరపడం కోసం రూల్స్ రూపొందించి ఆర్డినెన్స్ విడుదల చేసిన మరుసటిరోజే అనగా నవంబర్ 24 ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 0.25 శాతం అదనపు అప్పుకు అనుమతి పొందడం కోసం ఈ చట్ట సవరణ చేశారని కేవలం ఒకసారి మాత్రమే అప్పు పొందడం కోసం ప్రజలపై శాశ్వత భారాన్ని చట్ట సవరణ చేశారని వివరించారు. ప్రస్తుత ఆస్తి పన్ను ఏటా 15% చొప్పున పెంచితేనే ఈ చట్టం వచ్చిన నాటి నుంచి నేటికీ ఆస్తి పన్ను 100% పెరిగిందని పేర్కొన్నారు. ఇంటి పన్ను చెల్లించాలని అధికారులు మైకుల ద్వారా ఆరాటే ప్రచారాలు చేస్తున్నారు కానీ ప్రజలు ఎదుర్కొంటున్న కనీసం మౌలిక వసతులు తీర్చడంలో విఫలమయ్యారన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి పదిహేను శాతం ఆస్తి పనులు పెంపుదల లేకుండా తక్షణమే నిలిపివేయాలని వారు సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు.

## వైసీపీ పార్టీ నీ వీడి 10 కుటుంబాలు గౌరు దంపతుల సమక్షంలో టిడిపిలో చేరిక



కర్నూలు పల్లె వెలుగు.......పాణ్యం నియోజవర్గం కల్లూరు అర్బన్ 30 వ వార్డ్ శరీన్ నగర్ వైసీపీ పార్టీకి చెందిన ముఖ్యమైన 10 కుటుంబాలు పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మరియు ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ గౌరు దంపతులు టిడిపి కండువాలు కప్పి ఆహ్వానించి వారికి స్వాగతం పలికారు .పార్టీ లో చేరిన వారు.సుమన్,కృష్టఫర్,అబ్రహం,బుజ్జి,కిరణ్,శేషు, రాజు,రమేష్,వంశి, చేరారు.ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి వీరేంద్ర కుమార్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులపై పాశవికంగా దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి.

**హాస్టల్ వార్డెన్ ను డిస్మిస్ ఫ్రమ్ సర్వీస్ చేయాలి**

**జాయింట్ కలెక్టర్ నవ్య కి వినతి**

**పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్**

కర్నూలు పల్లె వెలుగు. కోడుమూరు ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో చిన్నారులపై పాశవికంగా దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, హాస్టల్ వార్డెన్ డిస్మిస్ ఫ్రమ్ సర్వీస్ చేయాలనీ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్ డిమాండ్ చేశారు. కర్నూల్ నగరంలో కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జాయింట్ కలెక్టర్ నవ్య మేడం గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు రమణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కోడుమూరు ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో ఆరో తరగతి విద్యార్థిని అక్కడ సీనియర్ గా ఉన్న విద్యార్థి బెల్టుతో చితకబాదుతు గాయాలు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో వార్డెన్ నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి దాడి జరిగిందని అన్నారు. హాస్టల్ వార్డెన్ విధులకు సరిగ్గా హాజరు కాక విద్యార్థులను ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించాలని అక్కడున్న సీనియర్లను లీడర్లుగా ఉంచి చిన్నారుల విద్యార్థులపై దాడికి కారణమయ్యారని అన్నారు. కావున తక్షణమే స్పందించి విద్యార్థులను కొట్టిన వారిపై చర్యలు తీసుకొని హాస్టల్ వార్డెన్ డిస్మిస్ ఫ్రమ్ సర్వీస్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ నగర అధ్యక్షుడు దామోదర్, నాయకులు రాజు, నిఖిల్, సిద్ధార్థ్ మొదలైన వారు పాల్గొన్నారు.





# సమస్యల పరిష్కారానికి ప్రజలు సమయం ఇవ్వాలి

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

కర్నూలు పల్లె వెలుగు .... ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రజలు అధికారులకు నిర్దిష్ట సమయం ఇవ్వాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు రాగ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ఎస్ఈ రాజశేఖర్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి , ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, సూపరింటెండెంట్ వాజిద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని..**

1. చంద్రమౌళి నగర్ నందు తాగునీటి, రహదారులు, మురుగు కాలువల సమస్యలను పరిష్కరించాలని స్థానికులు బాలశౌరి, రఘురామయ్య, వంశీ తదితరులు కోరారు.

లి ఇలాంటి సమస్యను శ్రీనివాస్ నగర్‌కి చెందిన స్థానికుడు నరసింహ బాబు, మెట్రో నగర్‌కి చెందిన హనీఫ్, రఘు విన్నవించారు.

2. పందిపాడు ఇందిరమ్మ గ ృహాల్లో మోటార్లు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు పి.రాజు, ధర్మ, అన్వర్ విన్నవించారు.

3. 20వ వార్డు కరీంనగర్, సనత్ నగర్ నందు మురుగు కాలువ నిర్మించాలని సి.యస్.రాజు, ఆర్.ప్రభావతి తదితరులు కోరారు.

4. మారుతి మెగాసిటీ నందు కొంతకాలం క్రితం వేసిన బీటీ రహదారి అధ్వానంగా తయారైందని, మరమ్మతులు చేపట్టాలని స్థానికులు జైపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రామక్రిష? రెడ్డి కోరారు.

5. రిచ్‌మండ్ అవెన్యూ నందు పారిశుద్ధ్య పనులను చేపట్టాలని స్థానిక కాలనీవాసుల అసోసియేషన్ ప్రతినిధులు



వెంకటనాయుడు, పవన్ కుమార్, రఘునాథ్, కోటేశ్వరరావు కోరారు. 6. బాలాజీ నగర్ నందు వాటర్ ట్యాంక్‌ను నింపాలని బాలాజీ నగర్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు ప్రతాప్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, తదితరులు విన్నవించారు.

7. డెక్కన్ బిర్యానీ వద్ద రహదారి కన్నా కల్వర్ట్ ఎత్తు తక్కువ ఉండటం కారణంగా, మురుగు నీరు తమ ఇళ్ళ వద్దకు వస్తున్నాయని ఆదిత్య నగర్ వాసులు షఫి, రాఘవరెడ్డి, భాగ్యలక్ష్మి తదితరులు కోరారు.

# ప్రొఫెషన్ కోర్సుల్లో నైపుణ్యం సాధించి భవిష్యత్ లో స్థిరపడండి

### జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య



కర్నూలు,పల్లె వెలుగు ......ప్రొఫెషన్ కోర్సుల్లో నైపుణ్యం సాధించి, భవిష్యత్ లో స్థిరపడాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య విభిన్న ప్రతిభావంత విద్యార్థులకు సూచించారు..సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 13 ల్యాప్ టాప్ లను, 12 సెల్ ఫోన్లను జాయింట్ కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులకు అందజేశారు.. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న అర్హులైన విభిన్న ప్రతిభావంతుల కొరకు 13 ల్యాప్ టాప్ లను ఇవ్వడం జరిగిందన్నారు.. అదే విధంగా ఇంటర్ కోర్సు పూర్తి చేసిన 12 మంది విభిన్న ప్రతిభావంతులకు సెల్ ఫోన్లను అందజేయడం జరిగిందన్నారు... ఒక్కొక్క ల్యాప్ టాప్ దాదాపుగా 58 వేల రూపాయలు ఉంటుందన్నారు.. విద్యార్థులు ల్యాప్ టాప్ లు, మొబైల్ ఫోన్ లను వినియోగించుకుని వారి ప్రొఫెషనల్ కోర్సుల్లో నైపుణ్యం సాధించాలని, భవిష్యత్ లో ఉన్నత స్థానంలో స్థిరపడాలని జాయింట్ కలెక్టర్ విద్యార్థులకు సూచించారు... జాయింట్ కలెక్టర్ విద్యార్థులకు ల్యాప్ టాప్ లను అందజేస్తూ ఎక్కడ చదువుతున్నారు... ఏమి చదువుతున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.. బాగా చదువుకోవాలని జాయింట్ కలెక్టర్ విద్యార్థులను కోరారు.. కార్యక్రమంలో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రాయిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు...



## కోర్టు ఇచ్చిన స్టే ను ఇంప్లమెంట్ చేయండి

### పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



కర్నూలు పల్లె వెలుగు.... ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలిసిన పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గంబీ కల్లూరు మండలం : మార్కాపురం మరియు తడకనపల్లె గ్రామాల్లో "చౌక (రెషన్) దుకాణం" (పౌర సరఫరాల సంస్థ)నకు సంబంధించి కోర్టు ఇచ్చిన స్టే ను ఇంప్లమెంట్ చేయమని కోరుతూ వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గ్రామ నాయకులతో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలిసి అర్జీ అందజేశారు...ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు..

# ఫిర్యాదులు పునరావ ృతం కాకుండా చూడండి





## -పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 62 ఫిర్యాదులు -జిల్లా ఎస్పీఅధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల ప్రతినిధి. మార్చి 24 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 62 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందరరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఫిర్యాదిదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని , నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, సివిల్ తగాదాలు,అత్తారింటి వేధింపులు, మొదలగునవి ఉన్నాయి.ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద. జావళి ఆలోన్స్ , జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు

కొత్తపల్లి:( పల్లె వెలుగు 10 పరీక్షలు నాలుగవ రోజు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం గణిత మాధ్యమ పరీక్షకు 273 మంది విద్యార్థులు హాజరయ్యారు. కొత్తపల్లి పరీక్ష కేంద్రం నందు 188 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 183 మంది విద్యార్థులు హాజరు కాగా 5 మంది గైహాజరయ్యారని చీఫ్ ఎగ్జామినర్ వెంకటరమణ ఆచారి తెలిపారు. అదేవిధంగా గోకవరం పరీక్షా కేంద్రం నందు 97 మంది విద్యార్థులకు గాను 90 మంది హాజరు అవ్వగా 7 గురు విద్యార్థులు గైహాజరయ్యారని చీఫ్ ఎగ్జామినర్ వెంకట శివుడు వివరించారు. గణిత మాధ్యమ పరీక్షకు 285 మంది విద్యార్థులకు గాను 273 మంది హాజరయ్యారని 12మంది గైహాజరైన అయినట్లు చీఫ్ ఎగ్జామినర్లు వెల్లడించారు. పదవ తరగతి కేంద్రాలను సిట్టింగ్ స్క్వాడ్ రామాంజనేయులు, విద్యాశాఖ అధికారి-2 ఇనాయతుల్లా లు తనిఖీ చేశారు. విద్యార్థులు ఎవరు కూడా మాస్ కాపింగ్ కు పాల్పడకుండా పరీక్షల్లో రాయాలన్నారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు

## ప్రొద్దటూరు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల బోగస్ అటానమస్ పై చర్యలు తీసుకోవాలి.

### అడ్డదారిలో పొందిన న్యాక్ బి ప్లస్ ప్లస్ గుర్తింపును వెంటనే రద్దు చేయాలి

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 24

ప్రొద్దటూరు లోని శ్రీ గీతాశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ కి అర్హతలు లేకపోయినా దొంగ సర్టిఫికెట్స్ తో న్యాక్ కమిటీ కి డబ్బులు ఇచ్చి బోగస్ అటానమస్ తెచ్చుకున్నారని దీని పై చర్యలకు యూజిసికి సిఫార్స్ చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజులు మాట్లాడుతూఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల అటానమస్ హెూదా కు అర్హత లేదని గత సంవత్సర కాల క్రితం బెంగళూరు నుండి వచ్చిన న్యాక్ కమిటి తెలచ్చిందని, అయితే మళ్ళీ ఆరు నెలలకు మరొక కమిటీ ని రప్పించులోని డబ్బులు ఇచ్చి దొంగగా అటానమస్ తెప్పించుకొని సదరు కళాశాల యాజమాన్యం ప్రచారం చేస్తుందన్నారు అన్నారు. అటానమస్ హెూదా కంటే ముందు ఆ కళాశాల కు శాశ్వత గుర్తింపు ఉండాలని, దానికి రెండు ఎకరాల స్థలం లో సొంత భవనాలు ఉండాలి, కానీ ఆ కళాశాల యాజమాన్యం గీతాఆశ్రమం లోని భవనాన్ని 99 సంవత్సరాలకు లీజుకు తీసులోని వైవియు నుండే మళ్ళీ దొంగగా శాశ్వత గుర్తింపు కళాశాల యాజమాన్యం



తెచ్చుకింది. ఈ లీజు విషయం పై కూడా కోర్టులో కేసు నడుస్తుంది. అసలు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ కూడా కళాశాల వాతావరణం కంటే ఒక కాంప్లెక్స్ లో కొన్ని రూమ్ లు అద్దెకు తీసుకొని నిర్వహిస్తున్నట్లుందని, ఇట్లాంటి కళాశాలకి శాశ్వత గుర్తింపు, అటానమస్ హెూదా రావడానికి మన వర్సిటీ అప్పటి అధికారులు కూడా ఒక కారణం అన్నారు. గత ప్రభుత్వ అండదండలతో ఎలాంటి అర్హతలు లేకున్నా అన్ని సమాకుర్చుకొని దీని ద్వారా ఆ కళాశాల యాజమాన్యమే సిలబస్ రూపొందించుకొని, పరీక్షలు, మూల్యాంకణం తామే నిర్వహిస్తామని ప్రచారం చేసుకొని ఇష్టం వచ్చి నట్లు ఫీజులు వసూలు చేసుకోవడానికి ప్రయత్నలు చేస్తుందని తక్షణమే ఈ కళాశాల పై చర్యలు తీసుకోవాలని, అదే విధంగా తొందర్లో రాష్ట్రం విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారికి మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ గారికి కమిషనర్ కు కూడా అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేయబోతునట్లు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ ఆహారోత్పత్తులు వినియోగించండి.

### ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య గుర్తింపు కార్డు.




పల్లె వెలుగు వెలుగోడు: మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను పరిశీలించిన ఏవో పవన్ కుమార్ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి. వారు మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ పథకాలకు రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి కావున వ్యవసాయ భూములు కలిగిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రం వద్ద రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వెలుగోడు మండలంలోని గుంతకందాల వేల్పనూరు గ్రామ రైతులు ప్రక ృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన కూరగాయలు ఆహార ఉత్పత్తులు వినియోగానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీరకాలిక ఆరోగ్యం సమస్యను తగ్గించి, ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ఈఓఆర్డి మురారి, ఏపీఎం సుగుణపాల్, ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది నజీర్ శ్రీనివాసులు క ృష?స్వామి శివమ్మ రామయ్య తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్తల శిక్షణా కార్యక్రమం



కొత్తపల్లి - పల్లె వెలుగు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు దుద్యాల గ్రామం జడ్పీహెచ్ స్కూల్ నందు మూడు రోజుల పోషణ్ భి పడాయి భి కార్యక్రమం ద్వారా మూడు రోజులు శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది, ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా బిడ్డ పుట్టినప్పటినుంచి ఆరు సంవత్సరాల వయసు వచ్చేంతవరకు పిల్లల్లో జరిగే వివిధ రకాల అభివ ృద్ధి దశలు మరియు పోషణ మరియు నాణ్యమైన విద్యను అందించడం నవ చేతన ఆదర్శ శీలా కార్యక్రమాల ద్వారా అందించాల్సిన సేవలు మరియు లక్ష్యాలు గురించి ట్రైనింగ్ ఇవ్వడం ఈ ట్రైనింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ కోటేశ్వరమ్మ గారు మరియు సూపర్వైజర్లు నాగేశ్వరమ్మ, ఆశీర్వాదమ్మ మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు



# కుప్పం నర్సింగ్ కళాశాల వార్షిక దినోత్సవం





చిత్తూరు జిల్లా బ్యూరో పల్లె వెలుగు మార్చి 24 : కుప్పం మండలంలోని కుప్పం నర్సింగ్ కళాశాలలో అత్యంత వైభవంగా నాలుగవ సంవత్సర నర్సింగ్ వార్షికోత్సవ వేడుకలు బీ సీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్, శాంతా నాగరాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగింది. బీసీ నాగరాజ్ మాట్లాడుతూ... నర్సింగ్ కోర్సును ఎంచుకున్న విద్యార్థినిలు చక్కగా క్రమశిక్షణతో చదువుకొని, కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ మాట్లాడుతూ... చదువులో ప్రతి దినము వ ృత్తిలో నైపుణ్యమైన వైద్య సేవను అందించాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపల్ ఎస్ జె విమల 2024 వ సంవత్సర కళాశాల పరీక్షల ఉత్తీర?తల గురించి వివరించారు. అలాగే విద్యార్థులు కళ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సాగర్ రాజు, కుప్పం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

కొత్తపల్లి:పల్లె వెలుగు మండలం లోని ఎర్రమటం గోకవరం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ జబీర్, డాక్టర్ దీపా నాగవేణి, డాక్టర్ జామాలుద్దీన్ మాట్లాడుతూ మర్చి 24వ తేది,1882 లో డాక్టర్ రాబర్ట్ కోచ్, బెర్లిన్ విశ్వవిద్యాలయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైజీన్‌లోని శాస్త్రవేత్తల బ ృందం క్షయవ్యాధికి కారణమైన టీ బీ బాసిల్లస్‌ను కనుగొన్నట్లు ప్రకటించడం ద్వారా శాస్త్రీయ సమాజాన్ని ఆశ్చర్యపరిచిన రోజును "వరల్డ్ టీబీ డే" గా ప్రపంచం గుర్తుచేసుకుంటుంది తెలిపారు. 2025 సంవత్సరం "వరల్డ్ టీబీ డే" నినాదం "అవును! మనం టీబీ ని అంతం చేయగలం: కట్టుబడి, పెట్టుబడి పెట్టండి, అందించండి" తో ముందుకు పోతుందని తెలిపారు.క్షయ వ్యాధి నిర్మూలించాలంటే తొలి దశలోనే గుర్తించి, చికిత్స తీసుకోవాలన్నారు. క్షయ వ్యాధిని తొలి దశలోనే గుర్తించినట్లయితే ఇతరులకు సోకకుండా కాపాడిన వాళ్ళు అవుతారని తెలిపారు.వైద్య సిబ్బంది టీబీ ఓడిపోతుంది, దేశం గెలుస్తుంది అంటూ ప్రతిజ్ఞ చేశారు.ఎర్రమాటం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో క్షయవ్యాధి పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ టీబీ సూపర్వైజర్లు చెరుకు రవికుమార్, మస్తానయ్య గోకవరం,కొత్తపల్లి, ఎర్రమాటం ఆరోగ్యం కేంద్రం వైద్యసిబ్బంది హెల్త్ ఏడ్యూకేటర్ రాఘవేంద్ర, సూపర్వైజర్ గుర్రప్ప, దేవకరణమ్మ, ఎల్ హెచ్ హెచ్ పి రాజేష్, శాంతి హెల్త్ అసిస్టెంట్లు రాజగోపాల్, సత్యం, సరిత, త్రివేణి, రేణుక, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రుషికొండ బీచ్ లో బ్లూఫ్లాగ్ ఎగురవేసిన కందుల దుర్గేశ

మంత్రి కందుల దుర్గేశ్ రుషికొండ బీచ్ లో బ్లూఫ్లాగ్ ఎగురవేశారు. కొన్ని రోజుల క్రితం రుషికొండ బీచ్ బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ ను డెన్మార్క్ సంస్థ నిలిపివేసింది. అయితే బీచ్ లో పరిస్థితులు చక్కదిద్దడంతో మళ్లీ బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ లభించింది. రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ కు సంస్థ ప్రతినిధులు బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ నేపథ్యంలో మంత్రి బ్లూఫ్లాగ్ ను ఎగురవేశారు. ఈ సందరరేగా కందుల దుర్గేశ్ మాట్లాడుతూ... అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేందుకు బ్లూఫ్లాగ్ తోడ్పడుతుందని చెప్పారు. బీచ్ పరిశుభ్రంగా ఉండేందుకు పర్యాటకులు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఏపీలో బీచ్ పర్యాటకానికి మరింత ఊతమిచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ కోసం క ృషి చేస్తామని మాట ఇచ్చామని... ఆ మాటను నిలబెట్టుకున్నామని అన్నారు.

# సకాలంలో పన్నులు వసూలు చేయండి.

## స్వచ్ఛసర్వేక్షన్ లో తిరుపతిని మొదటిస్థానంలో నిలపండి. కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 24పల్లె వెలుగు తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో అన్ని పన్నులు సకాలంలో వసూలు చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లు, స్వఛ్ సర్వేక్షన్ లో ర్యాంకింగ్, నగరంలో మెరుగైన పారిశుద్ధ్యం తదితర అంశాలపై అన్ని విభాగాల అధికారులతో కమిషనర్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ 2024-2025 సంవత్సరానికి ఇంటి పన్నులు, నీటి పన్నులు, భూగర్ డ్రైనేజి పన్నులు ఖాళీ జాగా పన్నుల బకాయిలు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. పన్నులు చెల్లించని నీటి కొళాయి కనెక్షన్, విద్యుత్ శాఖ వారి ద్వార ఇంటి కరెంటు కన్నెక్షన్లు డిస్కనెక్ట్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కువ మంది పన్నుల మినహాయింపు వస్తుందనే ఉద్దేశ్యంతో చెల్లించడం లేదని అధికారులు తెలిపారు. పన్నులు సకాలంలో చెల్లిస్తే ఏదైనా మినహాయింపు వస్తే కచ్చితంగా అందరికీ వర్తింపు చేస్తామని చెప్పారు.

స్వఛ్ సర్వేక్షన్ తిరుపతిని మొదటి స్థానంలో నిలపండి.

దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వఛ్ సర్వేక్షన్ తిరుపతిని మొదటిస్థానంలో నిలిపేందుకు ప్రజలతో కలసి అధికారులు, సిబ్బంది క ృషి చేయాలని అన్నారు. తిరుపతి నగరంలో పారిశుద్ధ్యం మెరుగ్గా చేపడుతున్నామని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది, అధికారులు అందరూ చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్వఛ్సర్వేక్షన్ ప్రజల మొబైల్స్ ద్వారా మంచి అభిప్రాయంతో ఓటింగ్ వేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. తద్వారా తిరుపతిని మొదటిస్థానంలో నిలిపేందుకు వీలుంటుందని అన్నారు. నగరంలోని ప్రజలు %ష్ట్రజా//ంఎఎబతీఝఅ.శీతీస్త్ర%. ద్వారా ఓటు వేసి మన నగరాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. నగరంలో చెత్త కుప్పలు ఉన్నా, పారిశుద్ధ్యం లోపించినా, డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయకున్నా టోల్ ఫ్రీ నెంబర్లు 0877-2256766, 9000822909 కాల్ చేయాలని ప్రజలకు తెలిపారు. ప్రతి రోజూ మీ ఇంటి వద్దకు చెత్త వాహనం వస్తోందని అందరూ తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించాలని ప్రజలను కోరారు. అలా కాకుండా రోడ్లమీద, కాలువల్లో చెత్త వేస్తే అపరాధ రుసుము విధిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.సి.పి. మహాపాత్ర, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర రెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ హరిక ృష?, డి.ఈ.లు, ఏ.సి.పి.లు, తదితరులు ఉన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 59 వినతులు.

## కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 24 పల్లె వెలుగు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 59 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 8 మంది తమ సమస్యలు తెలుపగా, 51 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ , కార్పొరేటర్ రాధాక ృష? పాల్గొని పెండింగ్ లో ఉన్న టి.డి.ఆర్. బాండ్లు వెంటనే మంజూరు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందరరేగా కమిషనర్



మాట్లాడుతూ టిటిడి పరిపాలనా భవనం పక్కన వేసిన రోడ్డున పూర్తిగా వేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని, టీడీఆర్ బాండ్లు ఇప్పించాలని, ఇండ్ల కొరకు డబ్బులు కట్టామనీ %ఖ% డబ్బులు ఇప్పించాలని, పద్మావతి నగర్ లో నీటి వసతి కల్పించాలని, తమ స్థలంలో నిర్మించుకున్న ప్రహరిని ఎటువంటి నోటీసులు లేకుండా తొలగించారని, తన భర్త మునిసిపల్ వాహనం ప్రమాదంలో మరణించారని తనకు న్యాయం చేయాలని, వినాయక స్వామి గుడి నిర్మాణం చేస్తుంటే ఆటంకం కల్పిస్తున్నారని, కొత్తపల్లి నలంద స్కూల్ ప్రాంగణాన్ని నలంద నగర్ గా పేరు మార్చాలని, నగరంలో నీటి వ్యాపారం ఎక్కువ కావడంతో భూగర్ జలాలు అడుగంటుతున్నాయని, వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నాయని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

# ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ రోడ్ల పనులు 100 శాతం పూర్తి

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. మార్చి 24 .పల్లె వెలుగు :ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా ప్రారంభించిన రోడ్ల నిర్మాణ పనులు వంద శాతం పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష?చరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్ అండ్ బీ రోడ్లకు ఉన్న పాట్ హెూల్స్ ను జిల్లాలో వంద శాతం పూర్తి చేయడం, అదే విధంగా పంచాయతీ రోడ్లకు సంబంధించి స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సిసి రోడ్లను 96 శాతం పూర్తి చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారని ఇందుకు సంబంధించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి నిర్దేశించిన 75 లక్షల పని దినాల లక్ష్యంలో ఇప్పటి వరకు 73 లక్షల పని దినాలు కల్పించామని... పెండింగ్లో ఉన్న లక్ష్యాన్ని అధిగమించి ఉపాధి వేతన దారులకు పనులు కల్పించడంలో ఎంపీడీవోలు, క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పంట నీటి కుంటలు, పర్కులేషన్ ట్యాంక్స్, ఫిష్ ట్యాంక్స్ తదితర వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 31వ తేదీ సాయంత్రంలోగా మస్టర్ మొత్తాన్ని వంద శాతం పూర్తి అప్డేట్ చేసి సంబంధిత బిల్లులు అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పి4 సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్న నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ అధికారులను, ఎంపీడీవోలను ఆదేశించారు. అదే విధంగా జిఓఎంఎస్.37 ప్రకారం నియోజకవర్గ ప్లాన్ ఏర్పాటు ఏర్పాటు చేసేందుకు నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. వేసవి తీవ్రత ద ృష్ట్యా గ్రీవెన్స్ కు వచ్చే వారి దరఖాస్తులను మండల స్థాయిలోనే పరిష్కరించేలా చూడాలన్నారు. జిల్లాలోని పట్టణాలలో ఉన్న ప్రధాన కూడళ్ల వద్ద చలువ పందిళ్ళు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పి4 సర్వేకు సంబంధించిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.శ్రీశైలంలో జరగు ఉగాది ఉత్సవాలకు సంబంధించి పెద్ద ఎత్తున కరా?టక నుండి ప్రజలు వస్తున్న సందరరేగా మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ, ఆత్మకూరు ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల వల్ల కోవెలకుంట్ల, దొర్నిపాడు, గోస్పాడు మండలాల్లో పంట నష్టం అంచనాలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.




# నవోదయం నాటు సారా నిర్మూలన గోడపత్రిక ఆవిష్కరణ



## నాటు సారా వలన కలిగే అనర్థాలను ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలి :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 24, పల్లె వెలుగు నాటు సారా వలన కలిగే అనర్థాలను ప్రజలలో విస్త ృత అవగాహన కల్పించి, నిర్మూలనకు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ పి జి ఆర్ఎస్ సమావేశ మందిరం నందు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదగా "నవోదయం" – నాటు సారా నిర్మూలన కార్యక్రమంపై అవగాహన గోడ పత్రికను, బుక్ లెట్ ను ఆవిష్కరించడం జరిగింది. ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ కెవిఎన్.ప్రభు కుమార్, జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి డాక్టర్ ఆర్.కుమరేశ్వరన్, తదితరులు పాల్గొన్నారు. ఆధ్వర్యంలో నవోదయం వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నాటు సారా పై ప్రజల్లో అవగాహన కలిగించి జిల్లాలో నాటుసార నిర్మూలనకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని అన్నారు. దీని కొరకు రాష్ట్ర ప్రభుత్వం "నవోదయం" కార్యక్రమం ద్వారా నాటు సారా పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో, పట్టణాల్లో అవగాహన సదస్సులను, ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నాటు సారా వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించడంలో సహాయం అందించడమే గాక, నాటు సారను సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంచి నాటు సారా రహిత జిల్లాగా పశ్చిమగోదావరి జిల్లాగా తీర్చిదిద్దేందుకు క ృషి చేయాలన్నారు. నాటు సారా తయారు చేసే వ్యక్తులు ఊరికి దూరంగా, మురికికుంటల దగ్గర ఉన్న నీటితో, పశువుల దాణాకు కూడా పనికిరాని నల్ల బెల్లం పులియ బెట్టి, దీనిలో వరి చెత్త, పాత చెప్పులు, బ్యాటరీలోని నల్లని కార్బనం వేసి ఊటను తయారు చేయడం జరుగుతుందన్నారు. త్వరగా పులియడానికి యూరియాను కూడా కలుపుతారని, ఆ వాసన ఆకర్షణకు ఆ ప్రాంతాల్లోని తొండలు, బల్లులు, తదితర క్రిమి కీటకాలు అక్కడకు వచ్చి వాటిలో పడి చనిపోతాయనీ, ఇలాంటి ఊటతో ఆశాస్త్రీయ పద్ధతులతో నాటుసారా తయారవుతుందని వివరించారు. ఇలా తయారైన నాటుసార తాగటం వలన ఎంతోమంది చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోయి, వారి కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయన్నారు. అపరిశుభ్రంగా, ఆశాస్త్రీయంగా, విషపూరిత రసాయనాలతో తయారు చేసిన నాటు సారాను త్రాగడం వలన పౌష్టికాహార లోపం, నేర ప్రవ ృత్తి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం, చిన్న వయసులోనే మరణం, కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం తదితర తీవ్ర అనర్థాలు ఏర్పడతాయన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ నాటు సారాయి అమ్మడం, తయారు, రవాణా చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. ఎవరైనా నాటు సారాయి తయారు చేసిన, అమ్మిన, నిల్వ ఉంచిన వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని 8 సం.రంలు జైలు శిక్షతో పాటు, ఐదు లక్షల రూపాయలు వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత మాట్లాడుతూ ఎవరైనా మీ పరిసర ప్రాంతాల్లో నాటుసారా తయారుచేసిన, అమ్మిన, నిల్వ ఉంచిన, గంజాయి, తదితర మాదక ద్రవ్యాలు తయారు చేసిన రవాణా చేసిన ఎక్సైజ్, పోలీస్ అధికారులకు 14405 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారాన్ని అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ కెవిఎన్.ప్రభు కుమార్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి డాక్టర్ ఆర్.కుమరేశ్వరన్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు కె.ఎస్.వి కళ్యాణ్ చక్రవర్తి, కే.బలరామరాజు, ఎం.శ్రీనివాసరావు, ఎస్.రాంబాబు, ఇ.స్వరాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



మహానంది. మార్చి 24 .పల్లె వెలుగు : మహానంది మండలం లో పనిచేసే ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ లో వున్న వేతనాలు వెంటనే చెల్లించాలని భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ పార్టీ మహానంది మండల కన్వీనర్ పెరుమాళ్ళ చంద్రుడు డిమాండ్ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామీ పధకం కింద ప్రతి ఒక్కరికి పని కల్పించాలని పనిచేసే చోట సరైన వసతులు కల్పించాలని ఈ పధకాన్ని అమలుపరిచారు అయితే కొన్నిచోట్ల సరైన వసతులు కల్పించడం లో అధికారులు విఫలమైయ్యారని వారు ఆరోపించారు పండుగ నాడు కూడా పాస్టేనా అన్నట్లుగా శివరాత్రి మరియు ఉగాది కూడా వేతనాలు పడుతాయో లేదో పస్తులు ఉండలేక అప్పుల పాలు అవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకానైనా అధికారులు కూలీలకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రక ృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన కూరగాయలును వినియోగించండి.



గడివేములపల్లె వెలుగు మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తుల ద్వారాపండించిన కూరగాయలు వంకాయ,మునగ, ఆకుకూరలు ముల్లంగి, ఆకుకూరలు,క్యాబేజీ, క్యాలీఫ్లవర్ కూరగాయలను ప్రదర్శనను పరిశీలించిన గడివేముల తాసిల్దారు వెంకటరమణ ఎంపీడీవో వాసుదేవ గుప్తా స్టాలను పరిశీలించారు, వారు మాట్లాడుతూ, గ్రామ రైతులు ప్రక ృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన కూరగాయలు ఆహార ఉత్పత్తులు వినియోగానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీరకాలిక ఆరోగ్యం సమస్యను తగ్గించి ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని తెలిపారు. కొంతమంది రైతులు అక్కడే కూరగాయలను కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది ప్రభావతి, జి రాజశేఖర్,,సుధాకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భడ్రైనేజీ మరమ్మత్తుల తో వాహనాల రాకపోకలకు అంతరాయం.

## కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 24పల్లె వెలుగు నగరంలోని తిరుమల బైపాస్ రోడ్డు లోని 47 వ నంబర్ పిల్లర్ వద్ద భూగర్ డ్రైనేజీ కాలువ మరమ్మత్తులు చేయనుండడం వలన వాహనాల రాకపోకలకు అంతరాయం కలగనుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమల బైపాస్ రోడ్డులోని ఎస్.కే.ఫాస్ట్ ఫుడ్ సమీపంలోని 47 వ నంబర్ పిల్లర్ వద్ద భూగర్ డ్రైనేజీ కాలువల లీకేజి రావడం జరిగింది. ఈ పైప్ లైన్ పూర్తి తవ్వి మరమ్మత్తులు చేపట్టాల్సి ఉంది. ఈ పనులు సుమారు ఐదు రోజులపాటు జరగనున్నాయి. ఈ ఐదు రోజులపాటు వాహనాల రాకపోకలకు అంతరాయం కలగనుంది. కావున వాహన చోదకులు, ప్రజలు సహకరించాలని కమిషనర్ ఆ ప్రకటనలో కోరారు. ఈ మరమ్మత్తు పనులను పోలీసు అధికారులతో కలసి మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ. లలిత పర్యవేక్షిస్తున్నారు

# ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

## ఎంపీడీఓకార్యాలయంలోకార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎల్డిఓ రమణయ్య సమావేశం



మద్రిపాడు మార్చి 24 పల్లె వెలుగు : మద్రిపాడు మండల కేంద్రం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో డి ఎల్ డి ఓ రమణయ్య పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహించారు.గతంలో మండల వ్యాప్తంగా మంజూరైన ఇళ్ల నిర్మానాలను త్వరగా పూర్తి చెయ్యాలని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అదనంగా ఎస్సి , బీసీ లకు 50వేలు, ఎస్టీ లకు 75వేలు బిల్లులు పెంచినట్టు తెలిపారు. గ్రామాల్లో లబ్ధిదారులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వరప్రసాద్, ఇంచార్జ్ హౌసింగ్ ఏ అబ్దుల్ జామిల్, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు

# వరల్డ్ టీబీ డే..



ఆత్మకూరుమార్చి 24 పల్లె వెలుగు ఆత్మకూరు పట్టణం ప్రభుత్వ వైద్యశాల నందు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ రాయుడు, డాక్టర్ కవిత, డాక్టర్ షౌకత్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ మర్చి 24,1882 లో డాక్టర్ రాబర్ట్ కోచ్, బెర్లిన్ విశ్వవిద్యాలయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైజీన్లోని శాస్త్రవేత్తల బ ృందం క్షయవ్యాధికి కారణమైన టీ బీ బాసిల్లస్ను కనుగొన్నట్లు ప్రకటించడం ద్వారా శాస్త్రీయ సమాజాన్ని ఆశ్చర్యపరిచిన రోజును వరల్డ్ టీబీ డే గా ప్రపంచంగుర్తుచేసుకుంటుంది తెలిపారు. వైద్యులు సిబ్బంది డాక్టర్ రాబర్ట్ కోచ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 2025 సంవత్సరం వరల్డ్ టీబీ డేనినాదం అవునుమనం టీబీ ని అంతం చేయగలం కట్టుబడి, పెట్టుబడి పెట్టండి, అందించండి" తో ముందుకు పోతుందని తెలిపారు.క్షయ వ్యాధి నిర్మూలించాలంటే తొలి దశలోనే గుర్తించి, చికిత్సతీసుకోవాలన్నారు. క్షయ వ్యాధిని తొలి దశలోనేగుర్తించినట్లయితే ఇతరులకు సోకకుండా కాపాడిన వాళ్ళు అవుతారని తెలిపారు.వైద్య సిబ్బంది టీబీ ఓడిపోతుంది, దేశం గెలుస్తుంది అంటూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో టీ బీ సూపర్వైజర్.రవికుమార్, మస్తానయ్య, ఐ సి టీ సి కౌన్సిలర్ ప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ శివ, యస్ యస్ ఆర్ మేనేజర్ జబీబుల్లా, మెరిబా సిబ్బంది పాల్గొన్నారు,

# మామిడి పరిశోధన ఫలితాలు రైతులకు లాభసాటిగా ఉండాలి మంత్రి కొలుసు పార్థసారధి..

**రూ.30 కోట్లతో నూజివీడు మార్కెట్ యార్డ్ అభివృద్ధి**

**నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెరిగేలా నాణ్యమైన దిగుబడికి రైతులు కృషి చేయాలి**

**రైతులు మామిడి నాణ్యత పెంచితే ఎయిర్ కార్గో సేవలు కూడా అందుబాటులోకి తెస్తాం**

**మామిడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టింది.**

**రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి**

నూజివీడు చీఫ్ బ్యూరో ,మార్చి:24 పల్లె వెలుగు నూజివీడు మామిడి కి మరింత ఇమేజ్ చేకూర్చి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు నూజివీడు మార్కెట్ యార్డును 30 కోట్ల రూపాయలతో అభివ ృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర గ ృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడు మామిడి పరిశోధన కిసాన్ మేళా ,వర్కుషాప్ నూజివీడు పట్టణంలో నాగేంద్ర వరలక్ష్మి కల్యాణ మండపంలో సోమవారం జరిగింది. మామిడి పరిశోధన మార్కెట్ సౌకర్యాల,మామిడి రైతుల రాబడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వర్క్ షాపు లో చర్చించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గ ృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి వర్క్ షాప్ లో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించి,రైతులు, వ్యాపారస్తులు , అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నూజివీడు మామిడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, కానీ ఇటీవల కాలంలో నాణ్యమైన మామిడి దిగుబడి రాకపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంతగానో నష్టపోతున్నారన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల అభివ ృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, రైతాంగ సంక్షేమానికి సబ్సిడీతో కూడిన పథకాలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం విస్మరించిన మామిడి పంటకు భీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తామని మంత్రి చెప్పారు. నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెంచేందుకు నాణ్యమైన మామిడి పంట రైతులు క ృషి చేయాలనీ మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు పాదయాత్రలో నూజివీడు ప్రాంతంలోని మామిడి రైతులు తమ సమస్యలను లోకేష్ ద ృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, ఆ మేరకు మామిడి రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డులో వివిధ మౌలిక సదుపాయాలను 30 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేస్తున్నామని, వీటిని వినియోగించుకుని నాణ్యమైన మామిడి దిగుబడి అందించి నూజివీడు మామిడి ఇమేజ్ ను కాపాడుకోవలసిన బాధ్యత రైతులు, వ్యాపారులు, శాస్త్రవేత్తలపై ఉందన్నారు. నాణ్యమైన మామిడి దిగుబడికి తీసుకోవలసిన అవసరమైన చర్యలు, రైతులకు అవగాహన కలిగించేందుకు ఉద్యానవన, మార్కెటింగ్, మామిడి పరిశోధన శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి కమిటీ నియమించి, మామిడి పంటకు అనుకూలమైన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన మామిడి దిగుబడికి భూసారం పెంచేలా తీసుకోవలసిన చర్యలు, నాణ్యమైన మామిడి ఉత్పత్తి విధానాలపై రైతులకు అవగాహన కలిగించి, నూజివీడు మామిడికి పూర్వవైభవం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడి పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞులు రైతులకు ఉపయోగపడేలా మరిన్ని సూచనలు చేయవలసిన అవసరం ఉందన్నారు. మామిడి రైతుల ఆర్థికాభివ ృద్ధికి, పంటకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తానని, నాణ్యమైన మామిడిని విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన "ఎయిర్ కార్గో" సేవలను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. మామిడి రైతులకు లాభాలు పెంచడానికి ఉపయోగ పడేలా పరిశోధనలు ఉండాలని మంత్రి అన్నారు, మామిడి రైతులకు అశలు చిగురించేలా పరిశోధనలు ఉండాలి,మామిడి రైతుల కష్టాలు తీర్చడానికి మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం ఇన్సూరెన్స్ ప్రవేసపెట్టిందని మంత్రి తెలిపారు, మామిడి రైతులకు సబ్సిడీ ఎళీళీణాలు కూడా అందజేస్తున్న కూటమి ప్రభుత్వం,వాటిని మామిడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, మామిడి సంస్క ృతికి సాంప్రదాయాలకు,ఒక నిర్వచనం గా ఉందని, మామిడి ఆంధ్ర ప్రజల్లో దైనందిన జీవితంలో ఒకటిగా ఉందన్నారు. ఆంధ్రులు మామిడి పచ్చడి,మామిడి పండ్లు, లేని ఇల్లు అంటూ లేదు కాని మామిడి రైతుల జీవితం మాత్రం అగమ్య గోచరంగా మారిందని,మామిడి రైతులను ఆదుకోవడానికి అన్ని విధాలుగా నావంతు సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి అన్నారు, ఎరువులు విస్తారంగా వాడడం మాని సేంద్రియ ఎరువులు,సస్య రక్షణ చర్యల పై అవగాహన పెంచుకోవాలని మంత్రి తెలిపారు,మామిడి పరిశోధన కేంద్రంలో అవసరమైన సిబ్బందిని ప్రభుత్వంతో చర్చించి తాత్కాలిక పద్దతిలో సిబ్బందిని నియమించాలని మంత్రి సూచించారు, మామిడి పంటతో పాటు అంతర పంటను వేస్తే లాభసాటిగా ఉంటుందని దాని పై ద ృష్టి పెట్టాలని మంత్రి అన్నారు,విదేశాలకు మామిడి ఎగుమతి చేస్తే మామిడి రైతులకు కొంత లాభసాటిగా ఉంటుందని అన్నారు, ప్రవేట్ ఎక్స్ పోర్ట్ సంస్థలకు ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని తద్వారా విదేశాలకు మామిడి ఎగుమతి అయ్యి



మామిడి రైతులు లాభాల బాట పడతారని అన్నారు, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం సబ్సిటి అందజేస్తుందని దాన్ని మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు, మామిడి కాయలకు కవర్లు 60 శాతం సబ్సిడి అందిస్తుందని అందరూ వినియోగించుకుంటే అధిక రాబడి పొందవచ్చని మంత్రి అన్నారు,ప్రభుత్వంతో మాట్లాడి ఎయిర్ కార్గో త్వరలో ఏర్పాటు చేస్తానని మంత్రి అన్నారు, వచ్చే ఏడాది కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు, ఎరువులు కూడా సబ్సిటీ అందించే ప్రయత్నం చేస్తానని మంత్రి అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి క్లస్టర్లు, ఏర్పాటు చేస్తామని మంత్రి అన్నారు, కూటమి ప్రభుత్వం అందించే ఆర్థిక, సాంకేతిక పరిజ్ఞానం సహాయ సహకారం ద్వారా లాభాల బాట పడతారని వీటిపై మామిడి రైతులు అవగహన కల్గిఉండాలని మంత్రి అన్నారు, చింతలపూడి ఎత్తిపోతల పథకమునకు పర్యావరణ అనుమతులు రావలసి ఉందని, వాటిని సాధించి త్వరలోనే ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను, ఫుడ్ పార్క్ ను నూజివీడు ప్రాంతంలో ఏర్పాటుచేసి, నూజివీడు ప్రాంతానికి బంగారు భవిష్యత్తును అందిస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు. రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు, ప్రతీ ఇంటిలోనూ ఒక పారిశ్రామికవేత్తను రూపొందించేలా నూతర పారిశ్రామిక విధానాన్ని తీసుకువస్తామన్నారు. నూజివీడు మామిడి ఎప్పుడు వస్తుందా ప్రజలందరూ ఎదురుచూస్తూ ఉంటారని, నూజివీడు మామిడికి క్రేజ్ అటువంటిదన్నారు. అటువంటి నూజివీడు మామిడి పంట నాణ్యతలో ఇటీవల కొంత తగ్గుదల వస్తున్నదన్నారు. నూజివీడు మామిడి పంటలో కార్బన్, రసాయనిక ఎరువుల వినియోగాన్ని నివారించి నాణ్యతను పెంచేలా రైతులలో అవగాహన కల్పించాలనిమంత్రిఅన్నారు, ఈ సందరరేగా పలువురు రైతులు,సస్యరక్షణ చర్యల పై అవఘూహన, సాగులో మెలుకువలు పై పూర్తి అవగహన కల్పించిన మామిడి పరిశోధకులకు రైతులు క ృతజ్ఞతలు తెలియజేస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మామిడి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త సీతామహాలక్ష్మీ, ప్రభ ృతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించండి

**-ఫిర్యాదుదారుల అభిప్రాయాలు సేకరించండి**

**-పిజిఆర్ఎస్ కు 203 దరఖాస్తులు**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





నంద్యాల ప్రతినిధి. మార్చి 24 .పల్లె వెలుగు ):ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి నాణ్యతతో పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించడంతోపాటు ఫిర్యాదుదారుల నుండి అభిప్రాయాలు సేకరించాలన్నారు. జిల్లాలో దాదాపు 30 వేల అర్జీలు పరిష్కరించామని సంబంధిత ఫిర్యాదుదారుల నుండి అభిప్రాయాలు సేకరించేందుకు ప్రత్యేకత తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యను సరైన రీతిలో పరిష్కరించకుండా ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో ముగించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుదారులు సంత ృప్తి చెందేలా ఎండార్స్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న అరటి తోటలు పరిశీలించిన మంత్రి సవిత

**అధైర్య పడకండి ప్రభుత్వం అండగా ఉంటుంది**

**బాధితులను పరామర్శించిన మంత్రి సవిత**



అనంతపురం చీఫ్ బ్యూరో మార్చ్ 24పల్లె వెలుగు అనంతపురం జిల్లా శి%శీ%గనమల నియోజకవర్గం యల్లనూరు మండలం మరియు కడప జిల్లా లింగాల మండలం తాతిరెడ్డి పల్లి గ్రామంలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల యొక్క అరటి తోటలను ఉద్యాన శాఖ అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించిన లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవిత రైతులు ఎవరు అధైర్య పడకండి ,ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని, నష్టం జరిగిన ప్రాంతాల్లో అధికారులు పంట నష్టం ను వివరాలు సేకరిస్తున్నారని రైతులకు భరోసా కల్పించిన మంత్రి సవితమ్మ గారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ స్వామి ఆర్డీవో ,ఉద్యాన ,రెవెన్యూ శాఖ ,క్షేత్ర స్థాయి అధికారులు,రైతులు , పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో ఫిర్యాదులదారులతో స్వయంగా మాట్లాడి శాశ్వత పరిష్కారం చెయ్యాలి



**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం చీఫ్ బ్యూరో : మార్చి 24 పల్లె వెలుగు : పిజిఆర్ఎస్ లో అందిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రతిరోజు కొద్ది సమయాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలు సత్వర పరిష్కారానికి ఆర్డీవోలు, జిల్లా అధికారులు ప్రతిరోజు కొంత సమయం కేటాయించి సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి శాశ్వత పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిర్యాదులు ఎట్టి పరిస్థితుల్లో తిరిగి ఓపెన్ కాకూడదని, అర్జీదారునికి సంత ృప్తికరమైన నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, అంతే బాధ్యతతో అధికారులు కూడా ఫిర్యాదుల పరిష్కారానికి క ృషి చేయాలన్నారు. అర్జీల స్వీకరణ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్షిస్తూ మండల స్థాయి నుండే అర్జీల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపితే జిల్లా స్థాయి వరకు అర్జీదారులు ఎందుకు వస్తారని ప్రశ్నించారు. పరిష్కారానికి అనుకూలంగా లేని అర్జీల విషయంలో అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవాలను క్రోడీకరించుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలోనే అర్జీలను పరిష్కరించినట్లయితే రీఓపెన్ అవకుండా అధికారులకు సమయం కూడా ఆదావుతుందని హితవు పలికారు. సోమవారం నిర్వహించిన పి జి ఆర్ ఎస్ లో 241 ఫిర్యాదుదారులను స్వీకరించడం జరిగింది. భీమవరం మండలం రాయలం గ్రామానికి చెందిన చిన్నమిల్లి నాగ సూర్య ప్రకాష్ తనకు 96 సెంట్లు భూమి ఉందని మాకు తెలియకుండానే వెబ్ లాండ్ అడంగల్ నందు నా పేరు తొలగించి, తాడి వరప్రసాద్ అనే వారి పేరున మ్యుటేషన్ చేశారన్నారు. ఆ సమస్యను పరిష్కరించి న్యాయం చేయమని కోరారు. పాలకోడేరు మండలం చింతపల్లి సత్యనారాయణ తనకు వారస త్వంగా 186 చదరపు గజాల స్థలం వచ్చిందని, వ ృద్ధాప్యంలో అనారోగ్యంతో బాధపడు తున్నాని, స్థలం అమ్మకానికి పెడితే సరిహద్దు సమస్యల వల్ల అమ్మ లేకపోతున్నాని స్థలానికి సరిహద్దులు కొలిపించి తనకు అప్పగించవలసిందిగా కోరారు. భీమవరం మండలం గునుపూడికి చెందిన పెండిం సరోజినీ అర్జీనిస్తూ నా కుమార్తె నాకు గల రెండు ఇళ్ళను బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నదని నన్ను చంపాలని కూడా చూస్తోందని నాకు ఒక ఇంటిని నా పేరున రిజిస్టర్ చేయవలసిందిగా కోరారు. వీరవాసరం మండలం వీరవాసరకు చెందిన. ఎం క ృష?మూర్తి అర్జీనిస్తూ పంచాయతీ కుళాయి ద్వారా కలుషిత నీరు సరఫరా వస్తోందని దీనిపై పంచాయతీ కార్యాలయానికి, జిల్లా కార్యాలయానికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకునేదని తనకు మంచినీటి కుళాయి కొత్త కనెక్షన్ ఇప్పించి సమస్య పరిష్కరించాలని కోరారు. మొగల్తూరు మండలం మొగల్తూరు కి చెందిన వెల్లూరు రమేష్ అర్జీని ఇస్తూ నా తండ్రి పేరు న ఒక ఎకరం 53 సెంట్లు భూమి ఉందని తండ్రి అనారోగ్య కారణంగా తన తల్లికి వీలునామా రాయడం జరిగిందని తండ్రి చని చనిపోవడంతో సంబంధిత భూమిని తన తల్లి పేరు రిజిస్ట్రేషన్ కి వెళ్ల గా ఒక ఎకరం 48 సెంట్లు మాత్రమే ఉందని ఐదు సెంట్లు భూమి మరో వ్యక్తి పేరును నమోదు అయిందని కావున నష్టపోయిన ఐదు సెంట్లు భూమి నా తండ్రిపేరున ఇవ్వాలని కోరారు. భీమవరం మండలం కొత్త పూసలమర్రు గ్రామానికి చెందిన వాతాటి ఏసుబాబు అర్జీని ఇస్తూ నా స్థలంలో నుండి రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటుకు బస్వాని మురళి క ృష?ంరాజు ప్రయత్నిస్తు న్నారని దీనిపై మీ సేవలో ఫిర్యాదు చేస్తే పరిష్కారం కాలేదన్నారు.బస్వాని మురళీక ృష? రాజు మీ సేవలో చేసిన ఫిర్యాదును వెంటనే పరిష్కరించి మాకు నోటీసులు ఇచ్చారన్నారు. మా సమస్య పరిష్కారం కాలేదని సత్వరమే సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై దోసిరెడ్డి, డిపిఓ అరుణశ్రీ డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, ఐసిడిఎస్ పిడి బి. సుజాత రాణి, అధికారులు అధికారులు పాల్గొన్నారు..

# క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి




మహానంది మార్చి 24 పల్లె వెలుగు క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కార్తికేయ తెలిపారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందరరేగా క్షయ వ్యాధి నిర్మూలనకై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. క్షయ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణానికే ముప్పు వస్తుందని,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో హుసేన్ రెడ్డి,వైద్య సిబ్బంది,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 2024-25 రబీ పంట కాలమునకు ధాన్యం సేకరణకు సన్నాహాలు..

**118 రైతు సేవాకేంద్రాలద్వారా కొనుగోళ్లు..**

**రబీ ధాన్యం సేకరణపై జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రొక్యూర్మెంట్ కమిటీ సమావేశం..**



ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి, 24: పల్లె వెలుగు జిల్లాలో 2024-25 రబీ ధాన్యం కొనుగోలుకు సంబంధిత శాఖలు సమన్వంతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో రబీ ధాన్యం సేకరణపై జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రొక్యూర్మెంట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో రబీ పంటకు సంబంధించి 98 శాతం ఈకెవైసి పూర్తయిందన్నారు. జిల్లాలో 3,97,807 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పాదక కాగలదని అంచనావేసి 2,,25,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం లక్ష్యంగా అంచనావేశామన్నారు. జిల్లాలో వరి సాగు చేయుచున్న రైతు పేరును /కౌలు రైతుల యెక్క పేర్లను కూడా ఖచ్చితముగా నమోదు చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించుటకు కావలసిన గోనె సంచులను రైస్ మిల్లర్లు ముందస్తుగానే పరిశీలించి మంచి స్థితిలో గల గోనే సంచులను ముందుగానే నిర్దేశించిన గోడౌన్లలో ఉంచుటకు కావలసిన ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరతగతిన రవాణా కొరకు వాహనముల యొక్క వివరాలను ఆన్లైన్ నందు నమోదు ప్రక్రియ ప్రారంభించాలన్నారు. దాన్యం యొక్క



నాణ్యత ప్రమాణాలపై , ప్రభుత్వం రైతులకు కల్పించు సౌకర్యములపై అనగా, చెల్లించు ఖర్చు వంటి విషయములను రైతులకు గ్రామ సభల ద్వారా, కరపత్రములు/బ్యానర్లు ద్వారా పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం రాగలదని అంచనావేయడం జరిగిందన్నారు. సమావేశంలో ఆన్ లైన్ ద్వారా నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ్ రాజ్, ఏలూరు, జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారులు అచ్యుత్ అంబరీష్, ఎం.వి. రమణ, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ వి. శ్రీలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ భాషా, డిసివో శ్రీనివాస్, డిఎస్ఓ, జిల్లా అగ్రిట్రెడ్ మార్కెటింగ్ అధికారి, డి.సి.ఎం.ఎస్ అధికారి, ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ, డివిజనల్ మేనేజర్ - ఎఫ్.సి.ఐ. జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్, తూనికలు మరియు కొలతల సహాయ కంట్రోలర్, దాన్యం కొనుగోలు సహాయ ఏజన్సీల జిల్లా అధికారులు మరియు రైస్ మిల్లర్ల సంఘం అద్యకులు పాల్గొన్నారు

# మహానంది పుణ్యక్షేత్రంలో శుద్ధి కార్యక్రమాలు నిర్వహణ



మహానంది మార్చి 24 పల్లె వెలుగు :- మహానంది పుణ్యక్షేత్రంలో ఉగాది వేడుకలకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు మహానంది దేవస్థానం ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఆలయం నలుమూలల,ఆలయ పరిసరాల్లో నీటితో శుద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.ఇప్పటికే ఆలయ పరిసరాల్లో భక్తులు ఎండకు ఇబ్బందులు ఎదుర్కోకుండా సేమియాలు,గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 25 నుండి27 వ తేదీ వరకు ఎపిపిఎస్సీ పరీక్షలు

**పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబడవు.**

**ఎపిపిఎస్సీ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి**

**జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య**

కర్నూలు పల్లె వెలుగు ....ఎపిపిఎస్సీ పరీక్షలు నిర్వహణకు పగడ్బందిగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాలులో ఈనెల 25 నుండి 27 తేదీ వరకు ఏపీపీఎస్ సి వారు ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ లోని అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, మరియు అనలిస్ట్ గ్రేడ్-2, మరియు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఉద్యోగాల నియామకానికి నిర్వహించే పరీక్షల నిర్వహణపై జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25 నుండి 27 వ తేది వరకు నిర్వహించే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 25వ తేదీన కర్నూలులోని నంద్యాల చెక్పోస్ట్ దగ్గర గల అయాన్ డిజిటల్ ఇనిస్ట్యూట్ లో ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ లోని అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ నియామకం కొరకు పరీక్షలు, 25 వ తేదిన ఎమ్మిగనూరు లోని సెయింట్ జోసెఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో అనలిస్ట్ గ్రేడ్-2 నియామకం కోసం పరీక్షలు, 26 వ తేదిన %ఖీచీ% నంద్యాల చెక్పోస్ట్ దగ్గర గల అయాన్ డిజిటల్ ఇనిస్ట్యూట్ లో అనలిస్ట్ గ్రేడ్-2 నియామకం కోసం పరీక్షలు, %ూచీ% డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నియామకం కోసం పరీక్షలు, 27 వ తేది ,%ఖీచీ% అయాన్ డిజిటల్ ఇనిస్ట్యూట్ లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నియామకం కోసం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షలు కంప్యూటర్ ద్వారా నిర్వహించడం చేత విద్యుత్ అంతరాయం కలగకుండ చూడాలని విద్యుత్ శాఖ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, ఇన్విజిలేటర్లు వద్ద కూడా మొబైల్ వుండరాదన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు.



సమావేశంలో కలెక్టర్ కార్యాలయం ఏవో విజయశ్రీ,,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, ఏపీ ఎస్పీడీసీఎల్ సిబ్బంది, పోలీస్ శాఖ వారు,ఎపిపిఎస్సీ సెక్షన్ ఆఫీసర్ డిలేశ్వరరావు, లైజనింగ్ ఆఫీసర్స్,ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, సెక్షన్ ఇన్ఛార్జ్ లు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తీవ్రత దృష్ట్యా పిజిఆర్ఎస్ కార్యక్రమం ఉ.9:30 నుండి మ.12:30 గం.ల వరకు

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




నంద్యాల బ్యూరో. మార్చి 24 . పల్లె వెలుగు :వేసవి తీవ్రత ద ృష్ట్యా ప్రజారోగ్యాన్ని ద ృష్టిలో ఉంచుకొని ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉ.9:30 గం.లకు ప్రారంభించి మ.12:30 గం.లకు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో అర్జీల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వేసవి ఉషో?గ్రతలు రోజు రోజుకు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉ.9:30 గం.లకు ప్రారంభించి మ.12:30 గం.లకు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలందరూ గమనించి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అడిగిన వెంటనే సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారం మంజూరు.

**మంత్రి ఆనంకు ధన్యవాదాలు తెలిపిన టిడిపి నాయకులు గ్రామస్తులు.**

**ఆనం వీరాభిమాని దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రశంసలు**



మర్రిపాడు మార్చి 24 పల్లె వెలుగు : తమ గ్రామం మొత్తానికి కలిపి ఒకేఒక్క కరెంటు సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారం ఉండి హై వోల్టేజ్ సమస్యతో కరెంటు కష్టాలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గ్రామ టిడిపి నాయకులు ఆనం వీరాభిమాని దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి గ్రామస్తుల కోరిక మేరకు అడిగిన వెంటనే మరొక సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారంను మంజూరు చేయించి గ్రామస్థుల యొక్క మన్ననలను పొందారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. వివరాల్లోకి వెళితే మర్రిపాడు మండల పరిధిలోని ఇర్లపాడు గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఒకే ఒక్క సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారంతో రోజుల వ్యవధిలోనే చెడిపోతూ కరెంటు కష్టాలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో టిడిపి నాయకులు ఆనం వీరాభిమాని దుద్దిగుంట శ్రీనివాసులు రెడ్డి, గ్రామస్తులందరూ కలిసి ఆనం రామనారాయణ రెడ్డి ద ృష్టికి తీసుకెళ్లగా.. కరెంటు ఏడి తో మాట్లాడి తక్షణమే మరొక సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారాన్ని అందించి ఇర్లపాడు గ్రామస్తుల కరెంటు కష్టాలను తీర్చారు. ఈ విధంగా తాము అడిగిన వెంటనే తమ యొక్క సమస్యను పరిష్కరించిన దేవదాయ శాఖ మంత్రి వర్యులు రామనారాయణ రెడ్డికి మరియు విద్యుత్ శాఖ ఏడి కి గ్రామస్తులు రుణపడి ఉంటారని.. వారికి ఇవే మా ధన్యవాదాలు అని ఆనం వీరాభిమాని దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## పీఈఎస్ వైద్య కళాశాల పట్టభద్రుల దినోత్సవం



చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు , మార్చి 24: పీఈఎస్ వైద్య కళాశాలలో 17వ పట్టభద్రుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా 145 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు, 84 మంది ఎండి/ఎంఎస్ విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... వైద్య వ ృత్తి సేవా ధర్మంతో కూడినదని, మనుషుల జీవన గమ్యాన్ని మార్చగల శక్తి దీనిలో ఉందని ఆయన పేర్కొన్నారు. న్యాయ వైద్య వ ృత్తుల మధ్య సమాంతర గుణాలను గుర్తుచేస్తూ, ఈ వ ృత్తులు నమ్మకంపై నిలబడినవని చెప్పారు. ఆయన యువ వైద్యులను ప్రజాస్వామ్య ఆరోగ్య విధానాల రూపకల్పనలో భాగస్వాములవ్వాలని కోరారు. అనంతరం మాజీ మెడికల్ సూపరిండెంట్ డా. ఎల్. క ృష? ఎంఎస్ఆర్ అభివ ృద్ధిని, విద్యార్థుల క ృషిని అభినందించారు. ఈ కార్యక్రమానికి డా. వి.ఎస్.ఎస్.ఆర్. ర్యాలీ ఇంచార్జి డీన్, ప్రిన్సిపాల్, డా. సురేష్ క ృష?మూర్తి , మెడికల్ డైరెక్టర్ స్వాగత భాషణం ఇచ్చారు. ఈ సందరరేగా ఉత్తమ విద్యార్థిగా డా. ఎ. విజయ్ కుమార్ 2019%--%20 బ్యాచ్ ఎంపికైనందున, స్వర? పతకంతో సత్కరించారు. చేయబడింది. ఈ ఈ కార్యక్రమంలో డా. సుబ్రహ్మణ్య ఎన్.కె. , మెడికల్ సూపరిండెంట్, , అతిథులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మహానంది క్షేత్రంలో అన్యమతస్తులకు షాపులు కేటాయించరాదు వీ హెచ్ పి



మహానంది మార్చి 24 పల్లె వెలుగు ):- మహానంది క్షేత్రంలో జరుగుతున్న వేలం పాటల యందు అన్యమతస్తులకు షాపులు లీజు కు ఇవ్వటం కానీ లేదా సబ్ లీజ్ కు ఇవ్వడం కానీ జరగకూడదని నంద్యాల జిల్లా విశ్వ హిందూ పరిషత్ తరపున వినతిపత్రాన్ని ఈవో కు అందజేశారు.ఈ సందరరేగా జిల్లా కార్యదర్శి కిషోర్ కుమార్ మాట్లాడుతూ అన్యమతస్తులు దేవాలయ ప్రాంగణంలో వ్యాపార కార్యకలాపాలు చేయటం వల్ల హిందూ భక్తులకు ఎంతో ఇబ్బందిగా ఉంటుందని అన్నారు.అన్యమతస్తులకు మన మహానందీశ్వర స్వామి యొక్క ప్రాశస్తం పవిత్రత తెలియక భక్తుల మనోభావాలు తెలియక క్షేత్రానికి వచ్చిన భక్తులతో తరచూ గొడవలకు దిగుతుండడం ,మనం సామాజిక మాధ్యమాల్లో చూస్తున్నామని అన్నారు. శ్రీశైలం వంటి ప్రదేశాల్లో తరచూ ఘర్షణ వాతావరణం చూస్తున్నాం. ఇటువంటి ఘటనలు మహానంది క్షేత్రంలో జరగకూడదు అంటే ముందుగానే అన్యమతస్తులకి దుకాణాలు కేటాయించకపోవడం మంచిది అని హిందూ సమాజం నుండి విశ్వ హిందూ పరిషత్ కు వస్తున్న వినతుల నేపథ్యంలో మహనందీశ్వర దేవస్థాన ఈవో గారికి విశ్వ హిందూ పరిషత్ హిందూ సమాజ ప్రతినిధిగా వినతి పత్రం అందజేయడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు చంద్రశేఖర్,జిల్లా సేవా ప్రముఖ్ మోహన్ కిరణ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్యోతి ఉత్సవాలను విజయవంతం చేయండి

**ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదు**

**జ్యోతి ఉత్సవ కమిటీ సమీక్ష సమావేశంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడి**

బనగానపల్లె, మార్చి 24 పల్లె వెలుగు బనగానపల్లె మండల పరిధిలోని కాశీ విశాలక్ష్మి ప్రతిరూపమైన శక్తి స్వరూపిణి శ్రీ నందవరం చౌడేశ్వరి మాత ఉగాది, జ్యోతి ఉత్సవాలు విజయవంతమయ్యేలా వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ఈనెల 30 నుంచి ఏప్రిల్ 5 వరకు ఏడు రోజుల పాటు జరగనున్న ఉగాది జ్యోతి ఉత్సవాలకు సంబంధించి మండలంలోని అన్ని శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు అంతకు ముందు మంత్రి దేవస్థానం చేరుకోగానే జిల్లా దేవాదాయ శాఖ అధికారి మోహన్ ,ఆలయ ఈవో ఉపకమిషనర్ శ్రీమతి కామేశ్వరమ్మ వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య పూర?కుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి గరాలేయంలో అమ్మవారిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం అలయప్రాంగణంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి మోహన్, ఆలయ కార్యనిర్వానిధికారి, ఉప కమిషనర్ కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మంత్రి మాట్లాడారు. ఈ సందరరేగా అధికారులు ప్రతిఒక్కరు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తాగునీరు, పారిశుధ్యం, రవాణా, వైద్యం, విద్యుత్ వంటి విషయాల్లో ఆయా శాఖల అధికారులు పనిచేయడంతో పాటు,, భక్తుల భద్రత విషయంలో పోలీస్ శాఖ అంత సమన్వయంతో పనిచేయాలన్నారు.

**టీడీపీ పాలనలోనే దేవస్థానం అభివ ృద్ధి** ఆలయ అభివ ృద్ధి గురించి ప్రస్తావిస్తూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి చైర్మన్ పీవీ కుమార్ రెడ్డి దాతల నుంచి కోట్లాది రూపాయలు సేకరించి అమ్మవారి ఆలయాన్ని అభివ ృద్ధి చేయటం జరిగిందన్నారు. రానున్న కాలంలో మళ్ళీ ఆలయ అభివ ృద్ధి పై తాను ప్రత్యేక ద ృష్టి పెట్టానని తెలిపారు.ఆలయంలో త్రాగునీటికి ప్రభుత్వ ప్రమేయం.లేకుండా రూ. 12 లక్షలు వెచ్చించి భక్తుల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. మాజీ చైర్మన్ కుమార్ రెడ్డి, ఆలయ ఈవో కామేశ్వరమ్మ పర్యవేక్షణలో దాతల సహకారంతో ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం, ఆలయం తరపున కల్యాణ మండపం వంటి నిర్మాణాలకు ప్రణాళిక రూపొందించడము జరిగిందన్నారు. భవిష్యత్తులో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

**కూటమిపాలనలో ఆలయాలకు పూర్వవైభవం** గత ప్రభుత్వం ఎండోమెంట్ శాఖను గాలికి వదిలేయటంతో ఆలయాలు అభివ ృద్ధికి నోచుకోలేదని తమ కూటమి పాలనలో దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి ఆలయాల అభివ ృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచటంతో మళ్ళీ అన్ని దేవాలయాలకు పూర్వవైభవం వచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేవాలయాల ప్రాముఖ్యత గుర్తించి ఆ దిశగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఉమ్మడి కర్నూల్ జిల్లాల్లోని శ్రీశైలం, మహానంది, యాగంటి, అహోబిలం, మంత్రాలయం, బెలూమ్ గుహలు వంటి ఆలయాలు, సందర్శక ప్రాంతాలను ఒక టూరిజం హబ్ గా గుర్తించి భక్తులు ,సందర్శకులుఅన్ని ప్రాంతాలను రెండ్రోజుల్లో పర్యటించే వీలుగా చర్యలు తీసుకునే ప్రణాళికలు ఉన్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా దేవాదాయశాఖ అధికారి మోహన్, ఆలయ ఈవో, ఉప కమిషనర్ శ్రీమతి కామేశ్వరమ్మ, ప్రత్యేక అధికారి హరిచంద్రారెడ్డి, బనగానపల్లె సిఐ మంజునాథ్ రెడ్డి, నందివర్గం ఎస్సై వెంకటసుబ్బయ్య, టీడీపీ నాయకులు, ఆలయ మాజీ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అకాల గాలి వానకు నేల రాలిన మామిడి కాయలు.

**మామిడి తోటలను పరిశీలించిన రైతు బ ృందం.**

**అకాల వర్షానికి దెబ్బతిన్న మామిడి రైతులు.**





బేతంచెర్ల మార్చి 24( పల్లె వెలుగు ). బేతంచెర్ల మండలంలోని రహిమాన్ పురం, రంగాపురం,నాగమళ్ళ కుంట, కొత్త పల్లె, బుక్కాపురం, అంబాపురం, గూటుపల్లె, ముఖ్యంగా ఎంబాయి, రుద్రవరం, బైనపల్లె, సీతారామా పురం, శంకరాపురం, మొదలగు గ్రామాల లో మామిడి తోటలు కలవు. ఉన్నట్లుండి గత శనివారం సాయంత్రం అకాల గాలి వాన వల్ల మామిడి పిందెలు, కాయలు రాలి నెలపాలయ్యాయి. అనుకోకుండా ఈ గాలివాన వల్ల మామిడి రైతులు తీవ్ర దిగారేతికి గురయ్యారు.నంద్యాల జిల్లా ఎపి.రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బారాయుడు,బేతంచెర్ల మండల నాయకురాలు ఎం. రామలక్ష్మి, మామిడి రైతు లతో కలిసి,మామిడి తోటలో, గాలి వానకు రాలిపాడిన మామిడి కాయాలను,పిందెలను పరిశీలించారు. పరిశీలించారు.రహిమాన్ పురం గ్రామానికి చెందిన రైతులు సోమేశ్వరుడు,ఇ.అశోక్ గౌడ్, మణిప్రసాద్,సుశీల మొదలగు రైతులతో కలిసి మాట్లాడారు. ఒక ఎకరా మామిడికి ఖర్చు లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టామన్నన్నారు. ఎక్కువ భాగం పిందెలు, కాయలు రాలినవి. ఈ విపత్తు వల్ల నష్ట పోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, బాధతో రైతు సంఘం బ ృందానికి తెలిపారు.నష్టం జరిగిన రైతులందరు కలిసి, నష్ట పరిహారం పొందుటకు, రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం ద ృష్టికి తీసుకుపోయి, మామిడి రైతులకు న్యాయం జరిగే వరకు, పోరాటం చేసి, సాధించుకొనుటకు,రైతుల వెన్నంటి ఉంటామని తెలిపారు.

## నేడు ప్రొద్దుటూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న వైయస్ఆర్సీపీ మునిసిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్స్ మరియు కౌన్సిలర్లు.



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 24 మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రజల తరుపున గళం విప్పిన కౌన్సిలర్లు. కూటమి ప్రభుత్వ ప్రజలకు చేస్తున్న మోసాన్ని కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించిన వైయస్ఆర్సీపీ కౌన్సిలర్లు. లైసెన్స్ పేరుతో చిన్న మరియు మధ్యతరగతి వ్యాపారస్తుల పై అధిక పన్ను భారం మోపాలనే అంశాన్ని వాయిదా వేసిన కౌన్సిలర్లు. తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభుత్వంలో ప్రజల పై అధిక పన్నుల వేస్తూ చంద్రబాబు గారు స ృష్టిస్తున్న సంపద స ృష్టి పై కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించిన కౌన్సిలర్లు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినం



శిరివెళ్ళ :-సోమవారం నాడు డాక్టర్ ముకేశ్ ఆధ్వర్యంలో సి హెచ్ ఓ రామ్మోహన్ రెడ్డి స్థానిక ఆరోగ్య కేంద్ర సిబ్బందిచే ప్రపంచ క్షయ వ్యాధి అవగాహనర్యాలీనిర్వహించరు ఈ సందరరేగా డాక్టర్ ముఖేష్ మాట్లాడుతూ క్షయవ్యాధి అంటువ్యాధి అని రోగి దగ్గినప్పుడుతుమ్మినప్పుడు క్షయ.క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తాయని రెండు వారాలకు మించి దగ్గు జ్వరము బరువు తగ్గడం ఆకలి మందగించడము ఉమ్మిలో రక్తపడడం లక్షణాలుంటే ప్రభుత్వాసుపత్రిలో సంప్రదించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో గళ్ళ పరీక్ష ఎక్రేస్ పరీక్ష క్షయ వ్యాధి నివారణ మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. క్షయ వ్యాధి సాధారణంగా 80% ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని మిగతా 20% ఇతర భాగాలను ప్రభావితం చేస్తుందని తెలిపారు చేతి గోళ్లు వెంట్రుకలు తప్ప శరీరంలోని ఏ అవయవానికైనా సోకవచ్చని తెలిపారు చికిత్స లేకుంట క్షయవ్యాధితో మరణాలు సంభవించవచ్చు అని తెలిపారు. వ్యాధి నిర్ధారణ తర్వాత క్రమం తప్పకుండా మందులు వాడటం వల్ల క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. క్షయ వ్యాధిని శాశ్వతంగా నయం చేయవచ్చని తెలిపారు టీవీ వ్యాధిగ్రస్తుడు 10 నుండి 15 మందికి వ్యాధిని వ్యాప్తి చేస్తాడు కాబట్టి వ్యాధిగ్రస్తులను త్వరగా గుర్తించి చికిత్స చేస్తే వ్యాధి వ్యాప్తిని తగ్గించవచ్చు అని తెలిపారు. సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 2023 నాటికి టీబీ ని పూర్తిగా నివారించే లక్ష్యంతో గ్లోబల్ టార్గెట్ నిర?యించారని తెలిపారు మనిషిని క్రమంగా క్షీణి ం ప జేస్తుంది కనుక క్షయ అని పిలుస్తామని దేశంలో ప్రతి సెకండ్ కి ఒకరికి సోకుతుందని ప్రతిరోజు వెయ్యి మంది మ ృత్యువాత పడుతున్నారని తెలిపారు ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి నిర్ధారణ నివారణ చికిత్స పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు డాక్టర్లు నిర్దేశించిన విధంగా మందులను వాడకపోతే మొండి వ్యాధిగా మారే అవకాశం ఉందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి పిల్లలకు వ ృద్ధులకు గాలి వెలుతురు లేని బొగ్గు గనులలో పని చేసే కార్మికులకు మురికివాడల్లో నివసించే ప్రజలకు షుగర్ వ్యాధిగ్రస్తులుమద్యపానము ధూమపానము మారకద్రవ్యాలు వాడేవాళ్లకు వ్యాధి సోకే అవకాశం ఎక్కువ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సరస్వతి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు

## ఘనంగా హోమ్ మినిస్టర్ శ్రీమతి వంగళపూడి అనిత జన్మదిన వేడుకలు

జమ్మలమడుగు పల్లె వెలుగు మార్చి 24 ముద్దుబిడ్డ ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత జన్మదినాన్ని పురస్కరించుకొని జమ్మలమడుగు పట్టణం యస్సి కాలనిలో యస్సి,ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేకల ఆంజనేయులు మాట్లాడుతూ హోంమంత్రిగా మహిళల రక్షణ బాధ్యత సమర్ధవంతంగా నిర్వహిస్తుందని ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు మెరుగు అరుణ కుమారి, యం.ఆర్ పి యస్ నాయకులు కారపాకుల రాజ శేఖర్,మేకల ఓబన్న,భాస్కర్ సుధాకర్, మేకల లింగమయ్య, బిజెపి , రాముడు తదితరులు పాల్గొన్నారు



# 48 గంటల్లో హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్



నంద్యాల క్రైమ్. మార్చి 24 .పల్లె వెలుగు :ఈ నెల 22 వ తేదీ ఉదయము సుమారు 08.00 గంటలకు బండి ఆత్మకూరు మండలము, జిసి పాలెం నుండి నారాయణపురం గ్రామాల మధ్య ఉన్న బొగ్గుల కాలువ, అలుగు వంక వద్ద, నంద్యాల సుధాకర్ రెడ్డి ను అతి కిరాతకముగా హత్య చేసిన ఘటనలో, ఈ కేసులోని ముద్దాయిలను (4) ఈ దినము బండి ఆత్మకూర్ మండలము, పెద్ద దేవులపురం గ్రామ పరిసరాలలో గల ఏకశిలా అభయాంజనేయ స్వామి గుడి దగ్గరలో వున్న రోడ్ ప్రక్కన వున్ననీళ్ళ టాంక్ వద్ద అరెస్టు చేయడమైనది.

నేరస్తులు గుర్రాల రామ స్వామి,గుర్రాల శివన్న ఏ శివ ఏ,యెహోషువ,గుర్రాల తిరుపాలు,గుర్రాల లక్ష్మన్న ఏ లక్ష్మణ్, జి లింగాపురం గ్రామము, బండి ఆత్మకూర్ మండలము పైన కనబరచిన ముద్దాయులు తండ్రీకొడుకులు. 2015 సంవత్సరముల నుండి సదరు ముద్దాయిలకు మరియు మృతుడు నంద్యాల సుధాకర్ రెడ్డి కి వారి ఇంటి వెనుకల వున్న 6 సెంట్ల ఇంటి స్థలము విషయములో మనస్పర్ధలు వున్నాయి. ఈ విషయములో నంద్యాల సుధాకర్ రెడ్డి ముద్దాయిల పై సివిల్ కోర్టుకు వెళ్ళినాడు. కోర్టు వారు నంద్యాల సుధాకర్ రెడ్డికి అనుకూలంగా తీర్పు ఇచ్చినారు. తరువాత కోర్టు వారు మరియు రెవెన్యూ వారు వచ్చి స్థలమును కొలత వేసి నంద్యాల సుధాకర్ రెడ్డికు హద్దులు చూపించి బండలు పాతించి మృతుడు నంద్యాల సుధాకర్ రెడ్డికు స్థలమును అప్పగించినారు.ముద్దాయిలకు స్థలము లేదని నిర్ధారించినారు. కోర్టు కు వెళ్ళినా, ప్రభుత్వ అదికారులను కలిసినా, ప్రతిసారి మృతుడు నంద్యాల సుధాకర్ రెడ్డికి అనుకూలంగా తీర్పు వస్తున్నందున, ఆ స్థలము ముద్దాయిలకు రావాలంటే సుధాకర్ రెడ్డిని అడ్డుతొలగించుకోవాలని, ఎలాగైనా అతనిని చంపాలని ముద్దాయిలు నిర?యించుకొని, పథకం వేసుకున్నారు. పథకం లో భాగముగా, మృతుడు నారాయణపురం రోడ్ లో ఉన్న తన పొలమునకు వచ్చి, వెళ్ళే, సమయము తెలుసుకొని, నలుగురు ముద్దాయిలు ఒక రోజు ముందే రెక్కి నిర్వహించుకొని, పథకము లో భాగముగా 22.03.2025 వ తేదీన సుమారు 06.00 గంటలప్పుడు, మృతుడి యొక్క కదలికలను ముద్దాయి-4 లక్ష్మన్న మిగతా ముగ్గురు ముద్దాయిలకు ఇవ్వగా, సదరు ముగ్గురు ముద్దాయిలు (%ూ% -1 నుండి %ూ%-3) కలిసి వారి మోటార్ సైకిల్ పై బొగ్గుల కాలువ, అలుగు వంక చేరుకొని సుధాకర్ రెడ్డి కోసం మాటు వేసి ఉన్నారు. సుమారు ఉదయము 08.00 గంటలకు మృతుడు, మరియు అతని భార్య, పై స్థలమునకు రాగా, ముగ్గురు ముద్దాయిలు పొదలనుండి బయటకు వచ్చి, మోటార్ సైకల్ ను ఆపి సుధాకర్ రెడ్డి బార్య ను ప్రక్కకు నెట్టి , "కొడకా మాకు స్థలము రానివ్వకుండా అడ్డుపడుచున్నావు, నిన్ను చంపితే స్థలము మాది అవుతుంది అని మోటార్ సైకల్ పై వున్న సుధాకర్ రెడ్డిని, తిరుపాలు, శివ, రామస్వామి లు విచాక్షణరహితముగా తన మోటార్ సైకిల్ పై నరకగా, సుధాకర్ రెడ్డి అక్కడే చనిపోయాడు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు, నంద్యాల ఏఎస్పీ మంద. జావళి అలోన్స్ పర్యవేక్షణలో, 48 గంటలలో ఈ కేసును ఛేదించి, కేసు ఛేధనలో చురుకుగా వ్యవహరించిన సిఐ శ్రీనివాసుల రెడ్డి, బండి ఆత్మకూరు యస్.ఐ, యం.జగన్ మోహన్, మరియు మహానంది యస్.ఐ రామ్మోహన్ రెడ్డి మరియు సిబ్బంది షేక్ షా వలి, అన్వరుళ్ళ, సూర్య నారాయణ, శివానంద్, కిషోర్, అమీర్, హరినాథ్, శేఖర్, దుర్గా ప్రసాద్, నారాయణ స్వామి, సురేష్ బాబు, వెంకట స్వామి, హోమ్ గార్డ్స్ సుభాన్, జనార్ధన్ మరియు శంకర్ లను మరియు ఈ కేసులో కోర్ టీం సభ్యులు మధు మరియు శేఖర్ లను, నంద్యాల ఏఎస్పీ కుమారి మంద జావళి అలోన్స్ అభినంధించి, రివార్డులకు సిఫారసు చేసినారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 94 ఫిర్యాదులు.**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**



కర్నూలు పల్లె వెలుగు...కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 94 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) క్రిష? వర్ష పొదుపు సంఘంలో రూ. 8 లక్షలు తీసుకొన్నాము. ప్రతి నెల కంతులు కట్టించుకున్నారు. పొదుపు సంఘంలోని లీడర్లైన సభ్యులు బ్యాంకు కు డబ్బులు కట్టకుండా మోసం చేశారని బ్యాంకు నుండి నోటిసులు వచ్చాయని కర్నూలు, నిర్మల్ నగర్ కు చెందిన పల్లవి, రషీద, విజయలక్ష్మీ మరియు ఇతర సభ్యులు ఫిర్యాదు చేశారు.

2) నా పెద్ద కుమారుడు ఇల్లురాసి ఇవ్వాలని, ఇంటి, కుళాయి పన్నులు కట్టకుండా ఇంటి పట్టాలు తీసుకెళ్ళి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు, కోత్తపేటకు చెందిన సుంకులమ్మ ఫిర్యాదు చేశారు.

3) ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి కర్నూలు కు చెందిన సూర్య మాధవరావు రూ. 6 లక్షల 50 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు , వెంకటరమణకాలనీకి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు.

4) వాటర్ ప్లాంట్ ఫిట్టింగ్ చేస్తానని చెప్పి ఒక లక్ష రూపాయలు తీసుకొని కర్నూలు కు చెందిన వారిష వాటర్ టెక్స్ మున్నా మోసం చేశాడని కర్నూలు , మద్దూర్ నగర్ కు చెందిన రామ్ మూర్తి ఫిర్యాదు చేశారు.

5) కోడుమూరు వెంకటగిరిలో ఉన్న రెండున్నర ఎకరాల పొలాన్ని రంగమ్మ డబ్బులు తీసుకుని అమ్మినది. మనవడు గిడ్డయ్య అడ్డుపడి ఆమె ను రిజిష్టర్ చేయనియవ్వ కుండా మోసం చేస్తున్నాడని కర్నూలు కు చెందిన అంజనమ్మఫిర్యాదు చేశారు.

6) పట్టాబిరామయ్య కుటుంబఅవసరాల కోసం డబ్బులు తీసుకోని ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు , సంతోషనగర్ కు చెందిన రహీంబీ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్బంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.

# టీ. బి అంటే భయం వద్దు టీబి కి చికిత్స ముద్దు



బనగానపల్లె మార్చి 24 పల్లె వెలుగు టీబీ వ్యాధి అంటే భయం వద్దు చికిత్సతో దాని నయం చేసుకోవచ్చని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్యం వైద్యులు డాక్టర్ శివ శంకరుడు తెలిపారు ప్రపంచ టీబి దినోత్సవం సందర్భంగా సోమవారం టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శివశంకరుడు ,మాట్లాడుతూ దగ్గు మాత్రమే టిబి లక్షణం కాదు ఒక వారం పైబడిన దగ్గు, రాత్రి సమయంలో జ్వరం, ఎక్కువుగా బరువు తగ్గడం , గళ్ళలో రక్తం పడటం, ఛాతిలో నొప్పి.ఈ లక్షణాలు ఏమైనా మీకు అనిపిస్తే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు వెళ్ళి ఉచితంగా గళ్ళ పరీక్ష చేస్తారు. ఈ గళ్ళ పరీక్ష ద్వారా క్షయ వ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుంది కావున మీరు ఏమైనా అటువంటి లక్షణాలు కనిపిస్తే ఈ అవకాశాన్ని వినియోగం చేసుకోండి అలాగే ఈ క్షయ వ్యాధికి ఉచితంగా ఏ ప్రభుత్వ ఆసుపత్రిలోనైనా సరే మందులు సరఫరా చేయబడుతాయి. ఈ మందులు ఆరు నెలలు పాటు మీ ఇంటి దగ్గరకే ఉచితంగా డాట్స్ పద్దతి ద్వారా అందించబతుతాయి అలాగే టిబి వ్యాధిగ్రస్తునికి పౌష్టికాహారం కోసం ఉచితంగా ప్రతి నెల 500 రూపాయిలు వ్యాధిగ్రస్తుల బ్యాంకులో ఖాతాలో జమ చేయబడుతుంది ఈ వ్యాధిగ్రస్తులు మంచి పోషకాహారం తీసుకోవాలి అని తెల్పడం జరిగింది. "టిబి అంటే భయం వద్దు - టిబి కు చికిత్స ముద్దు" అని సూచించడం జరిగింది. . ఈ కార్యక్రమంలో డాక్టర్ వైద్యులు శివశంకరుడు, డాక్టర్ %ూ%. సుహేల్ బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ జి. సరస్వతి, సూపర్వైజర్ అయ్యమ్మ, లాబ్ టెకీషియన్ హసీన, స్టాఫ్ నర్సులు . ప్రభావతి, శివ శంకర్ గౌడు,.రమేష్, తులసి , ఏఎన్ఎం అరుణ, ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం పాల్గొన్నారు..

## రేషన్ కార్డు ఈకైవేసి గడువు కాలం పెంచాలి



పల్లె వెలుగు మార్చి 24 డోన్ మండల తాసిల్దార్ నాగమణి కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ నెంబర్ ఈ నాగరాజు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రేషన్ కార్డు ఈ కేవైసీ గడువు కాలం మార్చి నెల 31 తో ముగుస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారులు తెలియజేశారని చాలామంది ఈ కేవైసి గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో ఉన్న కార్డుదారులు చేయించుకోలేదని ఈ కేవైసీ గురించి సచివాలయంలో కూడా ఎటువంటి ప్రకటనలు చేయలేదని రెవెన్యూ అధికారులు కూడా పేపర్ ప్రకటన ద్వారా ఈ కేవైసీ చేయించుకోమని తెలియజేయలేదని కావున చాలా మంది వినియోగదారులకు ఈ కేవైసీ విషయము గురించి సరిగా ప్రచారం లేనందువలన ఇంతవరకు ఈ కేవైసీ చాలామంది చేసుకోలేకపోయారు.ఈ ప్రభుత్వం ఈనెల 31వ తేదీతో ఈ కేవైసీ చేయించుకోకపోతే రేషన్ కార్డులు రద్దు చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేపర్ ద్వారా తెలియజేశారు. ఆర్థిక ఇబ్బందులతో రైతులు చాలా మంది వలస గుంటూరు తదితర ప్రాంతాలకు పోయి పచ్చిమిరపకాయలు తెంపడానికి కుటుంబాలతో సహా కోస్తా ప్రాంతమునకు బ్రతుకుతెరువు కోసం పోయారు. వాళ్ళందరూ ఈ కేవైసీ చేయించుకోలేకపోయారు. ఉగాది పండుగకు అందరూ తిరిగి సొంత గ్రామాలకు చేరుకుంటారు చాలామంది విద్యార్థులు తెలంగాణ కరా?టక తదితర ప్రాంతాలలో బీటెక్ విద్యను అభ్యసించి వారు చాలామంది ఉన్నారు. వారందరూ ఈ కేవైసీ చేయించుకోలేదు ఈ కేవైసీ చేయించుకోకపోతే రేషన్ కార్డు రద్దు అయితే ఫీజు రీబర్స్మెంట్ కార్యక్రమం ప్రభుత్వం వస్తుంది కావున విద్యార్థులను గుర్తించి ఈ కేవైసీ గడువు కాలం మరి కొంతకాలం పొడిగించడానికి డోన్ తాసిల్దార్ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం పంపించి గడువు కాలం పొడిగించడం తమ వంతు సహాయం చేస్తారని ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్లు నాగరాజు వినతిపత్రం ఇచ్చానని తెలియజేశారు.

## పేకాట శిబిరం పై దాడి
## 35250 రూపాయల నగదు స్వాధీనం
### పోలీసుల అదుపులో 8 మంది, పరారీలో 7 మంది నిందితులు

రుద్రవరం ప్రతినిధి మార్చి 24 పల్లె వెలుగు మండల కేంద్రానికి సమీపంలో గల మామిడి తోటలలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి నుండి 35 250 రూపాయల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏఎస్ఐ భూపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల మేరకు రుద్రవరం గ్రామ పొలిమేరలో ఉన్న నాగమ్మ మామిడి తోట సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో 8 మందిని అదుపులోకి తీసుకోగా మరో ఏడుగురు పరారయ్యారన్నారు . వీరి వద్ద నుంచి 35 ,250 నగదును స్వాధీనం చేసుకుని వీరిపై కేసు నమోదు చేసి విచారణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.



## క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం.... డా.అమర్నాధ్ రెడ్డి
### ఆలమూరు ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం





రుద్రవరం ప్రతినిధి మార్చి 24 పల్లె వెలుగు క్షయ వ్యాధి నిర్మూలించేందుకు అందరూ కంకణం కట్టుకోవాలని వైద్యాధికారి డాక్టర్ అమర్నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు . సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మండలం లోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆరోగ్య సిబ్బంది క్షయవాది దినోత్సవాన్ని నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది, ఎఎన్ఎమ్, ఆశా కార్యకర్తల చేత ప్రతిజ్ఞలు చేయించారు. ఈ సందర్భంగా విద్యాధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ క్షయ అనేది ఊపిరితిత్తులకు సంబంధించినది అయిన చర్మం నుండి మెదడు వరకు శరీరంలోని ఏ భాగాలకైనా వచ్చే అవకాశం ఉంటుందన్నారు దీరకాలిక రోగాలలో క్షయ వ్యాధి ప్రధానమైనది అన్నారు. మైకో బ్యాక్టీరియా ట్యూబర్ కిలోసిన్ అనే సూక్ష్మ క్రిమి వల్ల ఈ వ్యాధి వస్తుందని అన్నారు. ఒక వ్యక్తి శరీరంలోకి బ్యాక్టీరియా ప్రవేశించిన తర్వాత రక్తం ఆక్సిజన్ అధికంగా ఉన్న శరీర ప్రాంతాలలో కేంద్రీకృతమై క్రమంగా వ్యాధి పెరుగుతుంది అన్నారు. జ్వరం, దగ్గు దగ్గినప్పుడు రక్తం రావడం చాతిలో నొప్పి అనుకోకుండా బరువు తగ్గడం జరుగుతుందని అన్నారు. అలసట చెమటలు పట్టడం ఆకలి లేకపోవడం కూడా క్షయ వ్యాధికి కారణాలు అని అన్నారు. శరీరంలో వ్యాధి నిరోధకతను బట్టి యాంటీబయాటిక్స్ మందులను సూచించడం జరుగుతుందని అన్నారు. వ్యాధిని బట్టి రోగి మందులను తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది,ఎఎన్ఎమ్ లు, ఆశ వర్కర్లు క్షయ వ్యాధి గురించి అవగాహన ర్యాలీలను చేపట్టారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండిచిన పంటలతోనే ఆరోగ్యం పదిలం



రుద్రవరం ప్రతినిధి మార్చి 24 పల్లె వెలుగు పకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన పంటలు ఆకు కూరలు, కూరగాయలు తినడం వల్ల ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చని ప్రకృతి వ్యవసాయ ఎం సి ఆర్ పి శివశంకర్, ఎం సి ఆర్ పి ఎల్ గౌరీ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన ఆకుకూరలు, కూరగాయల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ఆకు కూరగాయలను వివిధ శాఖలకు చెందిన అధికారులు కొనుగోలు చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాట్లాడుతూ రుద్రవరం మండలంలోని నరసాపురం, మందలూరు గ్రామాలలో యూనిట్ ఏర్పాటు చేసి అన్ని రకాల ఉత్పత్తులను ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండిస్తున్నామన్నారు. పకృతి వ్యవసాయం పద్ధతులతో పండించిన పంటలు ఆకు కూరగాయలు తినడం వల్ల మనుషుల ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయన్నారు. పకృతి వ్యవసాయ పద్ధతులు రైతులు పాటించడం వల్ల వాతావరణంలో కాలుష్యము తగ్గిస్తుంది అన్నారు. భూమి సారవంతమవుతుందన్నారు. రైతులకు తక్కువ పెట్టుబడులతో ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. ఏటీఎం మోడల్ వల్ల రైతులకు నిరంతర ఆదాయము వస్తుందన్నారు. అందువల్ల రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి లు సుధాకర్, సుబ్బరాయుడు, నరసింహ, ఇస్సాకు, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న మనకు సూర్యగ్రహణం లేదు గోపి శర్మ.



రుద్రవరం ప్రతినిధి మార్చి 24 పల్లె వెలుగు ఈ నెల 29వ తేదీ అనగా శనివారం నాడు మనకు ఎలాంటి సూర్యగ్రహణం లేదని శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ తెలిపారు. కావున భక్తులు మండల ప్రజలు ఎటువంటి నియమాలు పాటించవలసిన అవసరం లేదన్నారు. యధావిధిగా శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం మరియు మండలంలోని అన్ని దేవాలయాలలో స్వామివారి దర్శనం పూజా కార్యక్రమాలు యధావిధిగా జరుగుతాయి అన్నారు. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి యదావిధిగా ఆలయాలకు వెళ్లవచ్చని ఆయన తెలిపారు.

## కోడుమూరు సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం సంక్షేమ అధికారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు....కోడుమూరు సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం సంక్షేమ అధికారి జి.రాముడు ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు..కోడుమూరు సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో 11వ తేదీన హాస్టల్ లో ఉంటున్న పదవ తరగతి విద్యార్థి మహేష్ 7వ తరగతి విద్యార్థి పి. రాజు, 8వ తరగతి విద్యార్థి జె.ఇసాక్ లపై భౌతికంగా దాడికి పాల్పడినట్లు 24 వ తేదీన వాట్సప్ లో వీడియో వైరల్ అయింది.. ఈ ఘటన 11 వ తేదీ జరిగినప్పటికీ పై అధికారుల దృష్టికి తీసుకురాకపోవడంతో పాటు వసతి గృహ నిర్వహణ లో సరైన పర్యవేక్షణ చేయకుండా విధి నిర్వహణ లో నిర్లక్ష్యం వహించిన కారణంగా వసతి గృహ సంక్షేమ అధికారి జి.రాముడు ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు..

## జ్యోతి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు
## ఆలయ ఈవో .కామేశ్వరమ్మ



బనగానపల్లె మార్చి 24 పల్లె వెలుగు బనగానపల్లె మండలం నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానంలో ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 5 వరకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది నుంచి రాయభార, జ్యోతి మహోత్సవాలు జయప్రదంగా నిర్వహించుటకు సన్నాహాలు పూర్తయ్యాయని ఆలయ కార్యనిర్వహణాధికారి కామేశ్వరమ్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అన్ని శాఖలతో సమన్వయంగా కలిసి పనిచేసి నందవరం చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్సవాలు జయప్రదం చేస్తామన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సవిత





**అనంతపురం చీఫ్ బ్యూరో మార్చి 24 పల్లె వెలుగు** వివిధ ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వార సుమారుగా 35 మందికి మంజూరు అయిన చెక్కులను మంత్రి సవిత అందజేశారు శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గం కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందిన చెక్కులను రాష్ట్ర మంత్రి సవిత బాధితులకుఅందజేశారు .పెనుకొండ ,రొద్దం, పరిగి ,గోరంట్ల మండలాలకు చెందిన 35 మందికి 33,86,598 రూపాయల చెక్కులను బాధితులకు అందచేశారు. అధికారం వచ్చిన ఎనిమిది నెలలోనే నియోజకవర్గంలో 93 మంది 83 లక్షల రూపాయలు భాదితులకు అందజేశామన్న మంత్రి. పేద ప్రజలకు అత్యవసర పరిస్థితిలో మెరుగైన ఆరోగ్య సేవలు పొందడానికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి నిధులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని మంత్రి సవిత తెలిపారు . ఆపదలో ఉన్నప్పుడు వైద్య సేవలు పొందడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు ఎంతో దోహదపడతాయని, ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ఈ నిధులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం సహాయ నిధి నుంచి తమకు సహాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి సవితకు భాదితులు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# జనసేన ఎమ్మెల్యేల భేటీ

## జనసేన ఎమ్మెల్యేలు భేటీ అయ్యారని సమాచారం



**పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 24** కూటమి పార్టీలో సంచలనంగా మారింది విజయవాడలోని ఒక హొటల్లో భేటీ అయినట్లు తెలుస్తుంది ఈ భేటీకి నాదెండ్ల మనోహర్ సైతం హాజరైనట్లు సమాచారం నియోజకవర్గంలో తాము ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి ఎమ్మెల్యేలు వివరించారంట అధికారులు తమ మాట వినడం లేదని ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం

## క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం అనే కార్యక్రమం పై అవగాహన సదస్సు.



**గడివేముల పల్లె వెలుగు** నంద్యాల జిల్లా గడివేముల మండలం పరిధిలో ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది క్షయవాది దినోత్సవాన్ని నిర్వహించారు. వైద్య అధికారిని డాక్టర్ కె.రంజితకుమారి,ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి ఆమె మాట్లాడుతూ క్షయ అనేది ఊపిరితిత్తులకు సంబంధించినది అయిన చర్మం నుండి మెదడు వరకు శరీరంలోని ఏ భాగాలకైనా వచ్చే అవకాశం ఉంటుందన్నారు దీరకాలిక రోగాలలో క్షయ వ్యాధి ప్రధానమైనది అన్నారు. మైకో బ్యాక్టీరియా ట్యూబర్ కిలోసిస్ అనే సూక్ష్మ క్రిమి వల్ల ఈ వ్యాధి వస్తుందని అన్నారు. ఒక వ్యక్తి శరీరంలోకి బ్యాక్టీరియా ప్రవేశించిన తర్వాత రక్తం ఆక్సిజన్ అధికంగా ఉన్న శరీర ప్రాంతాలలో కేంద్రీకృతమై క్రమంగా వ్యాధి పెరుగుతుంది అన్నారు. జ్వరం, దగ్గినప్పుడు రక్తం రావడం చాతిలో నొప్పి అనుకోకుండా బరువు తగ్గడం జరుగుతుందని అన్నారు. అలసట చెమటలు పట్టడం ఆకలి లేకపోవడం కూడా క్షయ వ్యాధికి కారణాలు అని అన్నారు. శరీరంలో వ్యాధి నిరోధకతను బట్టి యాంటీబయాటిక్స్ మందులను సూచించడం జరుగుతుంది,వ్యాధిని బట్టి రోగి మందులను తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ 1,డాక్టర్ కిరణ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ 2, ఎంపీహెచ్ఈఓ మహేశ్వర్ రెడ్డి, పిహెచ్ఎన్, సర్వేశ్వరమ్మ, ఎంపీహెచ్ఎస్,మనోహర్, రాజకుమార్, స్టాఫ్ నర్స్ హసీనా, హాస్పటల్ సిబ్బంది పాల్గొని క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం కల్పించారు.

## బిలకల గూడూరు గ్రామంలో క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం అనే కార్యక్రమం

**గడివేముల పల్లె వెలుగు** నంద్యాల జిల్లా గడివేముల మండలం పరిధిలో గల బిలకల గూడూరు గ్రామంలో. సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది క్షయ వ్యాధి దినోత్సవాన్ని నిర్వహించారు.(సిహెచ్ఓ) కె. ప్రమీల మాట్లాడుతూ క్షయ అనేది ఊపిరితిత్తులకు సంబంధించినది అయిన చర్మం నుండి మెదడు వరకు శరీరంలోని ఏ భాగాలకైనా వచ్చే అవకాశం ఉంటుందన్నారు దీరకాలిక రోగాలలో క్షయ వ్యాధి ప్రధానమైనది అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ మరియు ఆశ వర్కర్లు వసంత లక్ష్మి, సరస్వతి, అరుణమ్మ, చంద్రావతి, గ్రామ మహిళలు పాల్గొన్నారు,



## మల్లన్న చెంతకు కన్నడిగుల పాదయాత్ర,

**ఆడపడుచు బ్రమరాంబ దేవికి పల్లకిలో పసుపు కుంకుమలు,**
**నల్లమల్ల గుండా కాలినడకన వేలాది కన్నడ భక్తజనం,**
**కొనసాగుతున్న901 సంవత్సరాల పాదయాత్ర సంప్రదాయం,**
**అటవీ మార్గంలో కన్నడిగులకు అడుగడుగున సేవలు,**





**ఆత్మకూరు మార్చి 24 పల్లె వెలుగు,** మమ్మును ఆదుకోవా.... మల్లయ్య. చేరుకుంటాం... మల్లయ్య అంటూ శ్రీశైలం మల్లన్న ను అడుగడుగున స్మరిస్తూ కన్నడ, మహారాష్ట్ర భక్తులు పాదయాత్రగా వెళు తున్నారు, శ్రీశైల భ్రమరాంబిక దేవిని తమ ఇంటి ఆడపడుచు గా శ్రీ మల్లికార్జున స్వామి వార్లను అల్లుడుగా భావించి కన్నడిగులు ఉగాది పర్వదినానికి పసుపు కుంకుమలను శిరస్సులపై మోస్తూ నల్లమల గుండా కాలినడకన శ్రీగిరి చేరెందుకు ముందుకు సాగుతున్నారు, ఉగాది ఉత్సవాలకు తమ ఆడపడుచును కనులారా తనవి తీరెంత వరకు వీక్షించేందుకు మండుటెండలను సైతం లెక్కచేయకుండా ఆదుకో మల్లయ్య మమ్ము రక్షింపు మల్లయ్య అంటూ పాదయాత్రగా వెళ్తున్నారు, శ్రీగిరి శ్రీ పర్వతం ఆ రెండు పర్యాయపదలైన శ్రీ మల్లికార్జునుడు భ్రమరాంబా దేవితో విడదీయరాని బంధం ఉన్న పవిత్ర రూపాలు రూపాలు ఏవైనా శ్రీశైల పర్వతంపై తమ ఇంటి ఆడపడుచు భ్రమరాంబా దేవి పతి పరమశివుడు మల్లన్నతో ఉంటున్న ఇంటికి ఆదిత్యం కోసం అడవులను దాటుతూ వెళ్తున్నారు, కరా?టక వాసులు ఆ పురుగునే ఉన్న మహారాష్ట్ర భక్తులు సైతం వెంట కదులుతున్నారు, మహా పర్వదినం ఉగాది నాటికి ఆది దేవుని పూజించాలనే సంకల్పంతో వేలాదిమంది కన్నడ మహారాష్ట్ర భక్తులు ఆత్మకూరు నల్లమల్ల అడవులు గుండా కాలినడకన వెళ్తున్నారు, భూ మండలానికి నాభి స్థానంగా పురాణాలు చెబుతున్న శ్రీశైలం క్షేత్రములో చెంచులు పూజలు నిర్వహించేవారు, తమ ఇంటి ఆడపడుచు గా భావించి శ్రీ భ్రమరాంబికా దేవిని దర్శించి పండుగకు ఆహ్వానించేందుకు ఎంతో ఉత్సాహంతో చీర సారతో సమర్పించేందుకు వెళ్తున్నారు, 901, సంవత్సరాలనుంచి కొనసాగుతున్న సాంప్రదాయాన్ని కాపాడుతూ కన్నడికులు ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీశైలానికి తరలి వెళ్తున్నారు, ఎండలను సాహిత్యం లెక్క చేయకుండా శ్రీగిరి వైపు అడుగులు వేస్తున్న కన్నడ భక్తులకు అడవి మార్గంలో అడుగడుగున ట్రస్టులకు చెందినవారు దాతలు పలు రకాల సేవలు అందిస్తూ తరిస్తున్నారు, అన్నదానం, అల్పాహారం, శీతల పానీయాలు,భక్తులకు అందిస్తూ ఉచిత వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేశారు, తర తరాల ఆచార వ్యవహారాలను భక్తి భావాన్ని పెంపొందించుకొని చిన్నారులు మొదలు వయోవృద్ధుల వరకు శ్రీశైలానికి కాలినడకన చేరుకోవడం ప్రతి ఏడూ ఉగాది ఉత్సవాల్లో ప్రత్యేకత,





## స్కూటర్ లో వస్తున్న వ్యక్తిని ఓమ్ని కార్ వెనక నుండి ఢీకొట్టడంతో స్పాట్ మృతి





**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 24** ఆర్ టి పి పి 600%ఎ౩% లో లాండ్ లూసూర్ కలమల్ల నివాసి. 6:45 %జూఎ% లో కలమల్ల - పొట్లదుర్తి మార్గంలో %దీ%. రాజారెడ్డి,40 సంవత్సరాలు భార్య సుజాత,35 సం, ఇతని భార్య భర్త ఎలక్ట్రిక్ స్కూటీ లో ప్రొద్దుటూరు వెళుతుండగా, వెనుక నుంచి వచ్చిన మారుతి ఓమ్ని కారు దాని డ్రైవర్ అతివేగంగా వస్తూ స్కూటీని వెనకనుంచి గుద్దగా, స్కూటీలో వెళుతున్న భార్యాభర్త గాయపడగా, భర్త బొచ్చు రాజారెడ్డి స్పాట్లో చనిపోయినాడు సార్. భార్య సుజాత ను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# యాగంటి లో స్వామివారికి పల్లకి సేవ



**బనగానపల్లె మార్చి 24 పల్లె వెలుగు** యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దేవస్థానం లో సోమవారం సందర్భముగా స్వామిఅమ్మవార్ల పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమము లో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ మహేష్ రెడ్డి, యాగంటిపల్లె మౌళీశ్వర రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**మహానంది మార్చి 24 పల్లె వెలుగు-** మహానంది మండలంలో పనిచేసే ఉపాధిహామీ కూలీలకు పెండింగ్లో వున్న వేతనాలు వెంటనే చెల్లించాలని భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ మండల కన్వీనర్ పెరుమాళ్ళ చంద్రుడు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..జాతీయ ఉపాధిహామీ పథకం కింద ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, పనిచేసే చోట సరైన వసతులు కల్పించాలన్నారు.కొన్నిచోట్ల సరైన వసతులు కల్పించడంలో అధికారులు విఫలమైయ్యారని ఆరోపించారు. పండుగ నాడు కూడా ఫస్తేనా అన్నట్లుగా శివరాత్రి, ఉగాది కూడా వేతనాలు పడుతాయో లేదో పస్తులు ఉండలేక అప్పుల పాలు అవుతున్నామని, ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.అధికారులు వెంటనే స్పందించి, కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## నారా భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేయండి



**చిత్తూరు జిల్లా బ్యూరో, కుప్పం పల్లె వెలుగు మార్చి 24 :** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో ఈనెల 26 నుంచి 29 వ తేదీ వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పర్యటించనున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ... నారా భువనేశ్వరి కుప్పంలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని గుడిపల్లి మండలం, శాంతిపురం మండలం, రామకుప్పం మండలాల్లో నారా భువనేశ్వరి పర్యటిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొవాలని పిలుపునిచ్చారు.

## ఆళ్లగడ్డ ఉప కారాగారాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన: జిల్లా జడ్జి ఆర్ వి వి ఎస్ మురళీకృష్ణ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 24 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ ఉపకారాగారాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐదవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవ సంఘం అధ్యక్షులు ఆర్ వివిఎస్ మురళీకృష?. సోమవారం జైలులోని వసతులు పరిసరాలు జైలులోని ముద్దాయిలతో ముచ్చటించారు. ముద్దాయిలకు న్యాయవాది ఉన్నారా లేదా అని ఆరా తీశారు. న్యాయవాదిని వారి కోసం ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. ఏదైనా సమస్యలు జైలులోకి లీగల్ ఎయిడ్ క్లినిక్ లోనికి న్యాయవాది ద్వారా చేయవచ్చున్నారు. లేదా ఆన్లైన్ నంబర్ ద్వారా 15100 ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. భోజన వసతులు మరియు వైద్యాధికారి సందర్శనలు జరుగుతున్నాయా, బాగున్నాయా ముద్దాయిలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపర్నెంట్ సెల్వంత్. జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద కందుకూరు జాతీయ రహదారి ప్రక్కన గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 24 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని పెద్ద కందుకూరు ఆలా౼కాలేజీ సమీపంలోని జాతీయ రహదారి వద్ద మంగళవారం ఒక గుర్తుతెలియని మృతదేహం కాలిపోయి లభ్యమైంది. పెద్ద కందుకూరు గ్రామ వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆళ్లగడ్డ రూరల్ సీ.ఐ. మురళీధర్ రెడ్డి, ఎస్సై హరిప్రసాద్ ఘటన స్థలాన్ని సందర్శించారు. నంద్యాల నుండి క్లూస్ టీమ్,ఫోరెన్సిక్ నిపుణుల బృందం కూడా ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహం బాగా కుళ్లిపోయి ఉందని, కొందరు వ్యక్తులు గడ్డికి నిప్పు పెట్టడంతో మృతదేహం ఆచూకీ లభ్యమైందని సిఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వ్యభిచార కేంద్రం పై దాడి... పోలీసుల అదుపులో నెల్లూరు యువతి : ఎస్.ఐ. మహమ్మద్ గౌస్



గార్లదిన్నె అనంతపురం జిల్లా (క్రైమ్ న్యూస్) మార్చి 24 పల్లె వెలుగు దినపత్రిక గార్లదిన్నె మండలంలో వ్యభిచార కేంద్రం నడుపుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు దాడులు చేపట్టారు. మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామ పరిసర ప్రాంతాల్లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ ఐ మొహమ్మద్ గౌస్ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఒక దాడి లో నెల్లూరు కు చెందిన యువతీ ని అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయ పొలంలో ఈ వ్యభిచారాన్ని నిర్వహిస్తున్నట్లు పత్రిక ముఖంగా తెలిపారు.

## చెప్పిన మాట వినలేదని... విద్యార్థి వీపుని విమానం చేసిన హాస్టల్ వార్డెన్.



ధర్మవరం సత్యసాయి జిల్లా( క్రైమ్ న్యూస్) మార్చి 24 పల్లె వెలుగు దినపత్రిక ధర్మవరం మండలంలో నాగులూరు లోని పీసీమర్ ఎం ఆర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి కిషోర్ ను వార్డెన్ 'సందీప్' పశు వును కొట్టినట్లుగా కొట్టినాడు. శరీరం పై వాతాలు కూడా తేలాయి. ఈ ఘటన ఆదివారం జరిగింది. విద్యార్థులు తల్లిదండ్రుల ప్రకారం, స్టడీ అవర్స్ ముగిశాక వేదికపై వెళ్లాలని వార్డెన్ సందీప్, కిషోర్ ను ఆదేశించారు. కిషోర్ వెళ్లకపోవడంతో వార్డెన్ సందీప్ కి కోపం తారా సాయికి చేరుకుంది. ఇంకేముంది? విద్యార్థి వీపు విమానం అయ్యింది. విద్యార్థి తల్లిదండ్రులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అసలు విషయానికి వస్తే స్కూల్ స్కూల్ యాజమాన్యం చట్ట ప్రకారం శిక్షితులైన ( బీఈడీ/ డి ఈ డి ) పూర్తిచేసిన ఉపాధ్యాయు లను మాత్రమే బోధన సిబ్బంది గా ఏర్పాటు చేసుకోవాలి. కానీ చాలా వరకు అలా జరగడం లేదు. తక్కువ జీవితాలకు, ఎలాంటి శిక్షణ లేని ఉపాధ్యాయులను నియమించుకుంటారు. అధికారులు కూడా తూతూ మంత్రంగా తనిఖీ నిర్వహిస్తారు. దాని ఫలితమే ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉంటాయి. ఇంతవరకు ఇలాంటి సంఘటనలు ఎన్ని జరగలేదు? షరా మామూలే. ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకుంటే గాని ఇలాంటి సంఘటనలకు చెక్ పెట్టలేము. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసిన, వాటిని అమలు చేయకపోతే, ఏం లాభం? ఇప్పటికైనా అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారని ఆశిద్దాం.


## ఒక నిండు ప్రాణాన్ని(డ్రైవర్) బలి తీసుకున్న రోడ్డు ప్రమాదం



పర్వత దేవరపల్లి అనంతపురం జిల్లా (క్రైమ్ న్యూస్) మార్చి 24పల్లె వెలుగు దినపత్రిక

పోయింది ఒక ప్రాణం మే కాదు, ఒక కుటుంబం దిక్కు లేనిది అయిపోయింది. వివరాల్లోకి వెళ్తే, కనగానపల్లి మండలంలోని పర్వత దేవరపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనకాల నుంచి ఐచర్ ఢీకొనడంతో బనగానపల్లి చెందిన డ్రైవర్ 'రాజు, అక్కడికి అక్కడే వృత్తి చేయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్లమీద కొద్దిపాటి ఆ జాగ్రత్త ఇటువంటి సంఘటనకు దారితీస్తుంది. ఇకనైనా ట్రాఫిక్ రూల్స్ పాటించి మన ప్రాణాన్ని,జనాల ప్రాణాన్ని, కాపాడుకుందాం.

## స్నేహితుని కుటుంబానికి అండగా



పల్లె వెలుగు / జహీరాబాద్ : కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆకలమరణానికి గురైన రవి కాంజామాల్ పూర్ గారి కుటుంబాన్ని పరామర్శించిన రవి మిత్రులు మిత్రులందరూ కలిసి వారి కుటుంబాన్ని ఓదార్చి కొంత ఆర్థిక సహాయాన్ని సుమారు 57200/- వాళ్ళ కుటుంబానికి ఇవ్వడం జరిగింది దాంతోపాటు పదోతరగతి 2005-2006 బ్యాచ్ మిత్రులైన మనం అండగా ఉంటామని వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఆడపిల్లల చదువుకి ఫీజు విషయంలో కానీ, బుక్స్ విషయంలో గాని సహాయం చేస్తామని వారి కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగింది.వీరు చేసిన చిన్న సహాయం వారి కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు చాలా ఆనందాన్నిచ్చింది. వారు మిత్రులందరిని అభినందించడం జరిగింది .అడిగిన వెంటనే స్పందించి సహాయం చేసిన మిత్రులందరికీ కుటుంబ సభ్యులు పేరుపేరునా ధన్యవదములు తెలియచేశారు.

## పలు గ్రామాల్లో ఎస్సి సబ్ ప్లాన్ గ్రాంట్ నుండి వచ్చిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డీ....

ములుగు జిల్లా ప్రతినిధి. మార్చి 24పల్లె వెలుగు : రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ పెద్దలు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు ఈరోజు మంగపేట మండల రాజుపేట గ్రామం లో ఇటీవల రాష్ట్ర మంత్రి సీతక్క గారి చొరవ తో మంగపేట మండలం కు 3.60.000.00 (మూడు కోట్ల అరవై లక్షల రూపాయలు ) మంజూరు అవ్వగా రాజుపేట గ్రామ%శీ% ఎస్సి కాలనీ లో 25 లక్షల రూపాయల గ్రాంట్ వర్క్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి గారు అదేవిధంగా తిమ్మ%శీ%పేట గ్రామం లో దళిత వాడల్లో చేపట్టిన 30 లక్షల రూపాయల వర్క్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమం లో... జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను రక్షించుకుందాం.

**మార్కెట్ బయట కొనుగోళ్లతో మార్కెట్ ఉనికికే ప్రమాదం.**

**వేబ్రిడ్జి తూకాలతో మోసపోతున్న రైతులు.**

**పాలకవర్గం, అధికారులు దృష్టి సారించాలి.**

**ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో దడువాయి, హమాలి, కూలీల ధర్నా**




కేసముద్రం, మార్చి 24 (పల్లె వెలుగు ): ప్రధానమంత్రి ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపికైన కేసముద్రం జాతీయ వ్యవసాయ మార్కెట్ ఉనికికే ప్రమాదకరంగా బయట కొనుగోలు జోరుగా నడుస్తున్నాయని తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ అన్నారు. గతంలో మార్కెట్లో సుమారు 1500 మంది హమాలి, కూలీలు పనిచేసేవారని ప్రస్తుతం 35 మంది దడువాయిలు, 350 కి పైగా హమాలి, కూలీలు మాత్రమే పనిచేస్తున్నారని, దీనికి కారణం సీజనల్ గా వచ్చే సరుకులు మార్కెట్ కు రాకపోవడమేనని ఆరోపించారు. దీంతో పని లేకుండా ఖాళీగా రోజుల తరబడి ఉంటూ, పస్తులతో గడపాల్సిన పరిస్థితి ఉందన్నారు. దీనికి నిరసనగా సోమవారం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మార్కెట్ కార్యాలయం ముందు దడువాయి, హమాలి, కూలీల, కార్మికులతో ధర్నా నిర్వహించారు. ప్రఖ్యాతిగాంచిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. మార్కెట్లో రైతుకు న్యాయం జరుగుతుందని, బయట అమ్మకం వల్ల వేబ్రిడ్జి కాంటాలతో జరుగుతున్న మోసాలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఒక్కొక్క వేబ్రిడ్జి ఒక్కో రకంగా తూకం చూపుతున్నాయని, అదే మార్కెట్ లో దడువాయిల ద్వారా రైతుకు సరైన తూకం లభిస్తుందన్నారు. కేసముద్రం మార్కెట్ లో లైసెన్స్ కలిగిన వ్యాపారులు మార్కెట్లో కొనుగోలు చేయకుండా చేస్తూ మార్కెట్లో ఖరీదు నిలిపివేసినప్పటికీ మార్కెట్ పాలక మండలి చర్యలు తీసుకోకపోవడంతో మార్కెట్ ను నమ్ముకుని బ్రతుకుతున్న హమాలీ, కూలీ, దడువాయి, కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, మార్కెట్ గేట్లు తీసి సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని, మార్కెట్ కు సరుకులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెట్ అధికారులను కోరారు. వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే హమాలీ, కార్మికులతో తక్కువ వేతనాలు ఇచ్చి పని చేయించుకోవడంతో స్థానిక కార్మికులకు పని లేకుండా పోతుందని, ఇప్పటికైనా మార్కెట్ పాలక మండలి చర్యలు తీసుకొని మార్కెట్ లోనే ఖరీదులై మార్కెట్ ను రక్షించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మార్కెట్ రైతులకు ఉపయోగపడకుండా ఆట స్థలాలుగా మారే అవకాశం ఉందన్నారు. వేబ్రిడ్జిల కారణంగా ఇరుకు రోడ్లపై వాహనాలు నిలిచి ప్రజలు, ప్రయాణీకులకు సమస్య ఏర్పడుతుందని, తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ మండల అధ్యక్షులు మిట్టగడుపుల వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో దడువాయి యూనియన్ నాయకులు మంగీలాల్, సింగిరెడ్డి కృష?, నాగేంద్రబాబు, బేతి రాజు, మోటపోతుల శ్రీను, హమాలీ యూనియన్ నాయకులు బండి రాజు, ఎస్ కే జిలాని, ప్రవీణ్, సంజీవ, కాసు సూరయ్య, యాకయ్య, కూలి యూనియన్ నాయకులు సకినాల ఐలయ్య, రాధక్క, అంతు తార, సాంబ లక్ష్మి, నీల, ఏమి, జాటోత్ మంజుల, పిన్నోజు విజయ, బాదావత్ కవిత, బోడ తార, బులీ, బీహార్ కార్మికులు చందన్ కుమార్ యాదవ్, సోహన్ యాదవ్, జోగేంద్ర యాదవ్, నీరజ్ యాదవ్ పాల్గొన్నారు.

## ఏపీ హోం మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్.



కేసముద్రం, మార్చి 24 పల్లె వెలుగు ): సోమవారం ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత పుట్టిన రోజు సందర్భంగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో కల్వల గ్రామానికి చెందిన ముప్ప శ్రీకాంత్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని పదవులు పొంది ప్రజా సేవ చేయాలని కోరారు.

## పాఠశాల విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ



కేసముద్రం, మార్చి 24 పల్లె వెలుగు : సోమవారం కల్వల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్ బి ఎస్ కె ఆధ్వర్యంలో కళ్లద్దాలను పంపిణీ చేశారు. గత నెలలో పాఠశాలలో నిర్వహించిన క్యాంపులో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, దృష్టిలోపం ఉన్నవారికి సోమవారం కళ్లద్దాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి నరేందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కె మెడికల్ ఆఫీసర్ డా.శివరాం, ఏఎన్ఎం లు సుమలత, హేమలత, ఆశా కార్యకర్త నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి.

కేసముద్రం, మార్చి 24 పల్లె వెలుగు ): స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ 94వ వర్ధంతిని ఆదివారం సాయంత్రం కల్వల గ్రామంలో సిపిఎం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ శాఖ కార్యదర్శి తాడబోయిన లింగమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భగత్ సింగ్ చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళులర్పించిన నాయకులు మాట్లాడుతూ నూనుగు మీసాల ప్రాయం లోనే భారత స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి, క్షమాభిక్ష కోరుకొంద ప్రాణ త్యాగం చేసిన విప్లవ వీరుడు భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాగంటి కిషన్, మండల కమిటీ సభ్యులు తాడబోయిన శ్రీశైలం, మోడెం వెంకటేశ్వర్లు, జల్లే జయరాజు, సుంకరి వెంకన్న, పోతరబోయిన ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## సాంస్కృతిక కార్యక్రమాలు




శ్రీశైలం మార్చి 24 పల్లె వెలుగు )దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) రమాదేవి డ్యాన్సు ఇనిస్ట్యూట్, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, మూషికవాహన, శివతాండవం, కాలభైరవాష్టకం, భో..శంభో, శివోహం తదితర మంజరి, శిశిర, సహస్ర, హిమబిందు, సౌజన్య, జస్విత, వర్షిణి, కీర్తిక, సుధీక్ష, భువన తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి. కార్యక్రమాలు

## శ్రీశైలం ఘాట్ రోడ్డులో విరిగిపడిన చెట్టు.. భారీగా ట్రాఫిక్ జామ్



శ్రీశైలం మార్చి 24 పల్లె వెలుగు దోర్నాల-శ్రీశైలం ఘాట్ రోడ్డులో కొద్దిసేపటి క్రితం ఓ చెట్టు రోడ్డుపై విరిగిపడటంతో భారీ గా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. తుమ్మలబయలు వద్ద ఈ ఘటన జరిగింది. దీంతో దోర్నాల వైపు సుమారు 5 %ఖవీ%.. శ్రీశైలం వైపు 5-6 %ఖవీ% పైగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేవలం టూ వీలర్లు మాత్రమే వెళ్లే పరిస్థితి నెలకొందని ప్రయాణికులు తెలిపారు. అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని కోరారు.

## రెండో విడత భూ సర్వే మరియు అవగాహన ర్యాలీలో పాల్గొన్న తాసిల్దార్ లక్ష్మీనరసింహ



అమరాపురంనంది పల్లె వెలుగు మార్చి 24: మండల పరిధిలోని నిద్రగట్ట గ్రామంలో భూ రీసర్వేపై తహసిల్దార్ లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో గ్రామసభ, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు తమ భూమిని రీసర్వే చేసుకునేవారు ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా సర్వే, సబ్ డివిజన్ చేయించుకోవచ్చునన్నారు. సర్వేలో భూములు ఎవరైతే సాగు చేస్తున్నారో వారికి పట్టాదార్ పాస్ పుస్తకం ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా డబుల్ పాసు పుస్తకాలు ఉన్న రైతులు ఈ భూ రీ సర్వే ద్వారా ఎవరు తక్కువ దారులో నిర?యించడం జరుగుతుందన్నారు. దీంతో రైతులు భూములను సర్వే చేయించుకొని పక్కాగా హక్కులు మరియు పట్టాదార్ పాస పుస్తకాన్ని పొందవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ రాధమ్మ లోకేష్ ,మండల సర్వేయర్ పుట్టు రాజు, పంచాయతీ కార్యదర్శి ఈరన్న, రెవెన్యూ కార్యదర్శి రవికుమార్, సర్వేయర్ అసిస్టెంట్లు రమేష్, గురు, నాగార్జున, సర్వేస్, పృథ్వీరాజ్, నవీన్, చేతన్ తదితరులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు అడ్వకేట్ బార్ అసోసియేషన్

**బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన న్యాయవాదులు రసీదుల్లా,,,,**

**సెక్రెటరీగా రామకృష? నాయుడు,,,,**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 24 కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మిగనూరు అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన న్యాయవాది రసీదుల్లా కి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీగా ఎన్నికైన ఆ రామకృష? నాయుడు కి హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రసీదుల్లా, వైస్ ప్రెసిడెంట్ పి, నాగన్న , సెక్రెటరీ ఎస్, ఆనంద్, జెయింట్ సెక్రెటరీ, ఎం,ఎజికియా, కే వెంకన్న, మురళీకృష? ,రామకృష?, రంగనాథ్, లింగమూర్తి ,రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు

## ముగతిలోని గ్రామ సమస్యలను పరిష్కరించాలి




నందవరం పల్లె వెలుగు మార్చి24 ముగతి గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేయంయు) జిల్లా సహాయ కార్యదర్శి జి. సోమేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం వారు గ్రామంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు పక్కనే తాగునీటి కోసం గుమ్మెను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ గుమ్మెకు 4 కొళాయిలు ఉన్న వాటికి బిరడాలు ఏర్పాటు చేయకపోవడంతో తాగునీరు వృధాగా పోతుందన్నారు. తాగుబోతులు రాత్రివేళ గుమ్మి పక్కనే కూర్చుని తాగే గ్లాసులు, బాటిల్ సీసాలు పడి వేయడంతో మురుగునీరు నిండి తాగునీటిని తెచ్చేవాళ్లకు దుర్వాసన వస్తుందని, ప్లాస్టిక్ గ్రాసులతో కాలువ నిండిపోయిందన్నారు. సమస్యపై పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కు విన్నవించిన కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సర్పంచ్, అధికారులు స్పందించి మురుగును తొలగించాలని లేకపోతే పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రమేష్, తిప్పన, గోవర్ధన్, ఉరుకుంద, వీరారెడ్డి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## సుమారు1000 మంది పేద ముస్లిం లకు రంజాన్ తోఫా

అనంతపురం అర్బన్ మార్చ్ 24 పల్లె వెలుగు అనంతపురం లలిత కళాపరిషత్తులో విశ్రాంత ఎస్పీ షేక్షావలి ఆధ్వర్యంలో రంజాన్ తోఫాలను పేద ముస్లింలకు అందించారు. దాదాపు 1000 మంది పేద ముస్లిం లకు రంజాన్ సోఫా ను అందుకున్నారు.ఇందులో స్థానిక ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభాకర్ చౌదరి, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశికుడు, టీడీపీ నాయకులు మురలీ ప్రముఖ టీడీపీ శ్రేణులు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున 50 వ డివిజన్ నుంచి ముస్లిం మైనార్టీ మహిళలు, ప్రజా సంఘాలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



